RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 | సంచిక : 232 | గురువారం 20 - 03 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## రూ.3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్




- ★ శాసనసభలో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్
- ★ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశం
- ★ ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన
- ★ రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- ★ మూలధన వ్యయం రూ.36,504 కోట్లు

## రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే ఎస్సీ వర్గీకరణ



- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో వర్గీకరణ కోసం అధ్యయనం
- వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలంగా తమ ప్రభుత్వం వాదన
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ వర్గీకరణ జరగలేదు
- మాదిగ బిడ్డను ఓయూకు, బాసర ఐఐటీకి వీసీలుగా తాము నియమించాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలంగా తమ ప్రభుత్వం వాదన వినిపించడంతోనే సాధ్యమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ వర్గీకరణ జరగలేదు.. మందకృష్ణ ఈ విషయం గుర్తించుకోవాలని అన్నారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గీకరణ.. మాదిగల న్యాయమైన హక్కు అని తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో వర్గీకరణ కోసం అధ్యయనం చేశామని అన్నారు. ఎస్సీ సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేసినందుకు కాంగ్రెస్, రాహుల్ గాంధీలను మాదిగలు అభినందించాలని చెప్పారు. భవిష్యత్‌లో న్యాయ పరమైన చిక్కులు రాకుండా.. వన్‌మెన్ కమిషన్ వేశామని గుర్తుచేశారు. 199 పేజీలతో ఓ నివేదికను కమిషన్ ఇచ్చిందని అన్నారు. ఎస్సీలను మూడు గ్రూపులుగా - మిగతా 2 లో

## స్మితా సభర్వాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం

- ఐఏఎస్ అధికారి స్మితాసభర్వాల్‌కు జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధమైంది.
- ఇన్నోవా వాహనం అద్దె కింద తీసుకున్న నిధులు తిరిగి యూనివర్సిటీకి చెల్లించాలంటూ ఆ నోటీసులు
- ప్రతి నెలా వాహనం అద్దె రశీదులు రావడంతో యూనివర్సిటీ యాజమాన్యం డబ్బులు చెల్లింపు
- ప్రభుత్వ పెద్దలు, న్యాయనిపుణుల సూచనల మేరకు తదుపరి చర్యలు



తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ నోటీసులు జారీ చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ రంగం సిద్ధం చేస్తోంది. ఇన్నోవా వాహనం అద్దె కింద తీసుకున్న నిధులు తిరిగి యూనివర్సిటీకి చెల్లించాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొనుంది. ఒకటి రెండు రోజుల్లో ఆమెకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో సీఎంఓలో అదనపు కార్యదర్శి హోదాలో ఉన్న స్మితా సభర్వాల్ లేఖ మేరకు 2016 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు.. నెలకు రూ.63 వేల చొప్పున అద్దె రూపంలో యూనివర్సిటీ నుంచి తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనం అద్దె పేరిట 90 నెలలకు రూ.61 లక్షలు తీసుకోవడాన్ని ఆడిట్ శాఖ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది.స్మితా సభర్వాల్ అద్దెకు తీసుకున్న టీఎస్ 08 ఈసీ 6345 - మిగతా 2 లో

## పుతిన్‌కు ఫోన్ కాల్.. గంటకు పైగా ట్రంప్ నిరీక్షణ!




- రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుతిన్‌కు ఫోన్ కాల్
- ట్రంప్ సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా ఈ విషయం వెల్లడి

## 'వెల్ కమ్ బ్యాక్.. క్రూ9..



- భూమి మిమ్మల్ని మిస్ అయింది
- సునీత రాకపై బృందానికి వెల్‌కమ్ చెబుతూ ఎక్స్ వేదికగా పోస్టు
- సుదీర్ఘ విరామం తర్వాత పుడమికి చేరిన వారికి యావత్తు ప్రపంచం వెల్‌కమ్ చెప్పింది

భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ రాకపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు సునీత బృందానికి వెల్‌కమ్ చెబుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భూమిపైకి తిరిగొచ్చారు. దాదాపు 9 నెలలపాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన ఆమె బుధవారం తెల్లవారుజామున 3.27 - మిగతా 2 లో

## 10 నెలల్లో 7 లక్షల కోట్ల పెట్టుబడులు

## 4 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు..!

- అశోక్ లేలాండ్ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ ప్రారంభం
- 10 నెలల్లో రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- 4 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి
- అశోక్ లేలాండ్ ప్లాంట్ పారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్




గత 10 నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.. 4 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయని తెలిపారు మంత్రి నారా లోకేష్.. కృష్ణా జిల్లా మల్లవల్లి పారిశ్రామికవాడలో అశోక్ లేలాండ్ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్‌ను ప్రారంభించారు లోకేష్.. దీంతో, అమరావతిలో తొలి ఆటోమొబైల్ ప్లాంట్‌గా నిలిచింది అశోక్ లేలాండ్.. ఈ యూనిట్‌లో ఎలక్ట్రిక్, డీజిల్ బస్సుల బాడీ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటు చేసింది హిందూజా గ్రూప్.. ఈ ప్లాంట్ ఏడాదికి 2,400 బస్సుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది.. ఇక, ఈ యూనిట్ ద్వారా ఫేజ్-1లో 600 మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కనుండా.. ఫేజ్-2లో 1,200 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని చెబుతున్నారు. - మిగతా 2 లో

### విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు

## కేంద్రం నిధులు మంజూరు




- రెండు నగరాల్లో సమగ్ర మొబిలిటీ ప్లాన్ రూపకల్పన కోసం సిస్ట్ర ఎంవీఏ సంస్థ ఎంపిక
- విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల సీఎంపీ నిధులు మంజూరు
- విశాఖలో మూడు కారిడార్లలో మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఆమోదం
- విశాఖలో 76.9 కిలోమీటర్లు ,విజయవాడలో 66.15 కిలోమీటర్లు మెట్రోరైల్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్

## మొదటిపేజీ తరువాయి

# రూ.3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్



శాసనసభలో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. 2025-26 ఏడాదికి రూ.3,04,965 కోట్లతో బడ్జెట్‌ను సభకు సమర్పిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా పేర్కొన్నారు.

"తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు" అని భట్టి విక్రమార్క అన్నారు.

**శాఖల వారీగా కేటాయింపు లిపీ..**

పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు,వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు,విద్యాశాఖ- రూ.23,108కోట్లు,మహిళా శిశుసంక్షేమశాఖ- రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ- రూ.5,734కోట్లు,కార్మికశాఖ- రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు,బీసీ సంక్షేమం- 11,405 కోట్లు,చేనేత రంగానికి- రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు,పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు,ఐటీ రంగం- రూ.774 కోట్లు,విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు,వైద్య రంగం- రూ.12,393 కోట్లు,పురపాలక రంగం- రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ.775 కోట్లు,క్రీడలు- రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు,దేవాదాయశాఖ- రూ.190 కోట్లు.

# స్మితా సభర్వాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధం



వాహనం నాన్ టాక్స్ కాదు, ఎల్లో ప్లేట్ వాహనం కాదు. ప్రైవేటు వ్యక్తిగత వాహనం పవన్‌కుమార్ పేరిట ఉన్నట్లు ఆడిట్ విచారణలో వెల్లడైంది. సీఎంవో స్మితా సభర్వాల్ కార్యాలయం నుంచి ప్రతి నెలా వాహనం అద్దె రశీదులు రావడంతో యూనివర్సిటీ యాజమాన్యం డబ్బులు చెల్లించినట్లు తేల్చింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ పనితీరుపై ఇటీవల ఏజీ జరిపిన విచారణలో కొన్ని తీవ్రమైన అవకతవకలు ఉన్నట్లు వెల్లడయ్యాయి. అందులో ఈ అంశం కూడా ఉంది. ఈ విషయంపై వివరణ కోరగా... స్మితా సభర్వాల్ వాహన అద్దెపై ఆడిట్ అభ్యంతరం నిజమేనని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్దాస్ జానయ్య అన్నారు.ఏజీ ఆడిట్ ఆధారంగా అంతర్గత విచారణ, విశ్లేషణ జరిపించామని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయం పాలకవర్గం దృష్టికి తీసుకురావడం ద్వారా సమావేశంలో కూడా విస్తృతంగా చర్చించామని, ఈ విషయంపై సమగ్ర నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నామని తెలిపారు. ప్రభుత్వ పెద్దలు, న్యాయనిపుణుల సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వర్సిటీ వీసీ పేర్కొన్నారు.

# 'వెల్ కమ్ బ్యాక్.. క్రూ9..!



గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సముద్ర జలాల్లో దిగారు. వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరడంతో ప్రపంచం మొత్తం ఊపిరి పీల్చుకుంది. సుదీర్ఘ విరామం తర్వాత పుడమికి చేరిన వారికి యావత్తు ప్రపంచం వెల్‌కమ్ చెప్పింది.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం సునీత విలియమ్స్ రాకపై స్పందించారు. ఈ మేరకు సునీత బృందానికి వెల్‌కమ్ చెబుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'వెల్ కమ్ బ్యాక్.. క్రూ9..! భూమి మిమ్మల్ని మిస్ అయింది. మీ అపరిమిత ధైర్యం, స్ఫూర్తికి ఇన్నాళ్లూ పరీక్ష ఎదురైంది. సునీతా విలియమ్స్, క్రూ9 వ్యోమగాములు మరోసారి వారి పట్టుదల ఏంటో అందరికీ చూపించారు. క్లిష్టమైన, అనిశ్చిత పరిస్థితుల్లో అచంచలమైన సంకల్పంతో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. లక్షల మందిలో స్ఫూర్తి నింపారు.అంతరిక్ష పరిశోధన అంటే మానవ సామర్థ్యాన్ని పెంచడం, కలలు కనడానికి ధైర్యం చేయడం, ఆ కలలను వాస్తవంగా మార్చే దృఢ సంకల్పాన్ని కలిగి ఉండటం. ఒక మార్గదర్శకురాలు, ఐకాన్ అయిన సునీతా విలియమ్స్ తన కెరీర్ అంతటా ఈ స్ఫూర్తిని ప్రదర్శించారు. మీరు విజయవంతంగా భూమికి తిరిగి రావడాన్ని గర్వంగా భావిస్తున్నాం. వ్యోమగాముల సురక్షితమైన రాక కోసం అవిశ్రాంతంగా పనిచేసిన వారందరినీ చూసి మేము గర్విస్తున్నాము' అని మోదీ పేర్కొన్నారు.

# పుతిన్‌కు ఫోన్ కాల్.. గంటకు పైగా ట్రంప్ నిరీక్షణ!

మొదటిపేజీ తరువాయి

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుతిన్‌కు ఫోన్ కాల్ చేయగా..ఆయన అందుబాటులోకి రావడానికి ట్రంప్ గంటకు పైగా నిరీక్షించారని అంతర్జాతీయ మీడియాలో కథనాలు పేర్కొన్నాయి.రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధానికి ముగింపు పలకడానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం గంటకుపైగా ఫోన్‌లో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. అయితే పుతిన్ అందుబాటులోకి రావడానికి ట్రంప్ ఫోన్‌కాల్‌లో గంటకు పైగా నిరీక్షించారని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అమెరికా అధ్యక్షుడు ఫోన్ చేసిన సమయంలో ఆయన మాస్కోలో పారిశ్రామికవేత్తలతో సమావేశంలో ఉన్నారని పేర్కొన్నాయి.ఈ విషయంపై రష్యా అధ్యక్షుడి ప్రెస్ సెక్రటరీ దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ.. ట్రంప్ ఏ సమయంలో ఫోన్ చేస్తారనే విషయం తమ అధ్యక్షుడికి తెలియనందువల్ల ఈ అసౌకర్యం కలిగిందన్నారు. యుద్ధం విషయంలో డొనాల్డ్ ట్రంప్, వ్లాదిమిర్ పుతిన్ మధ్య మంగళవారం జరిగిన చర్చలు దాదాపు రెండు గంటలు ఆలస్యమయ్యాయని అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వెల్లడించింది. మూడేళ్లకు పైగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధాన్ని విరమింపజేయడంలో భాగంగా ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజుల పాటు దాడులు నిలిపివేసేలా చూడాలని అమెరికా, రష్యా నిర్ణయించాయని పేర్కొంది.ట్రంప్ సైతం సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. పరస్పరం 175 మంది యుద్ధ ఖైదీలను బుధవారమే అప్పగించుకోనున్నట్లు ట్రంప్‌నకు పుతిన్ చెప్పారని వెల్లడించింది. తీవ్రంగా గాయపడిన 23 మంది ఉక్రెయిన్ సైనికుల్ని కూడా రష్యా అప్పగించనుందని తెలిపింది.



అమెరికా, దాని మిత్రపక్షాలు ఉక్రెయిన్‌కు చేస్తున్న సైనిక సాయాన్ని ఆపేయాలని పుతిన్ పట్టుబట్టినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. చర్చలకు ఉక్రెయిన్ సమ్మతి ఉందా, లేదా అనేది తెలియరాలేదు. మరోపక్క ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఐరోపా సమాఖ్య నేతలతో చర్చల్లో పాల్గొన్నట్లు కీవ్ అధికారిక వర్గాలు వెల్లడించాయి.

# రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే ఎస్సీ వర్గీకరణ

మొదటిపేజీ తరువాయి



విభజించారని తెలిపారు. వర్గీకరణ..ఎవరికీ వ్యతిరేకం కాదు.. మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.జెడ్పీటీషన్ నుంచి సీఎం వరకు.. మాదిగలు అభిమానించారు.. ఆదరించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గతంలో వర్గీకరణపై తాను అసెంబ్లీలో ప్రశ్నిస్తే.. తనను సభ నుంచి బయటకు పంపించారని గుర్తుచేశారు. వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలంగా తమ ప్రభుత్వం వాదన వినిపించడంతోనే సాధ్యమైందని ఉద్ఘాటించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తనకు మంచి మిత్రుడని..ఆయన అంటే తనకు ఎంతో అభిమానమని తెలిపారు. మంద కృష్ణకు తనపై కంటే కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలపై అభిమానం పెంచుకున్నారని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ వర్గీకరణ జరగలేదు.. మందకృష్ణ ఈ విషయం గుర్తించుకోవాలని అన్నారు. వర్గీకరణ తేల్చేవరకు కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.మాదిగ బిడ్డను ఓయూకు, బాసర ఐఐటీకి వీసీలుగా తాము నియమించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఏది ఏమైనా సరే అనే తమ ప్రభుత్వం వర్గీకరణ చేసిందని చెప్పారు. అవకాశం వచ్చిన దానిని మీరు ఉపయోగించుకోండి. పది మందికి సహాయం చేసేలా పనిచేయాలని సూచించారు. అప్పుడే మరో పదిమందికి అవకాశాలు వస్తాయన్నారు. తాను సీఎంగా ఉన్నంత వరకు మీవాడే ఉన్నారనుకోవాలని చెప్పారు. తాను కేవలం పేరు మాత్రమే కోరుకుంటానని తెలిపారు. ఈ ప్రభుత్వం మీదే.. మీ సంక్షేమం, అభివృద్ధికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించండి.. ప్రభుత్వం అండగా ఉంటుందని మాటిచ్చారు. రాహుల్‌గాంధీ కోసం ఒక భారీ బహిరంగ సభ పెట్టాలని కోరారు. విజయోత్సవ సభ పెట్టండి..అభినందనలు చెప్పాలని అన్నారు. గాంధీ కుటుంబం మీ నుంచి కోరుకునేది అభినందనలు మాత్రమేనని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# 10 నెలల్లో 7 లక్షల కోట్ల పెట్టుబడులు.. 4 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు..!

. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. 2022లో మల్లవల్లి పారిశ్రామిక వాడలో నేను పాదయాత్ర చేశాను.. అప్పుడు అశోక్ లేలాండ్ ప్లాంట్ నిర్మాణం నిలిపివేసి ఉంది. 2019-24 మధ్య ఏపీలో అనేక పరిశ్రమలు తరలి వెళ్లాయి.. ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి రాని పరిస్థితిని ఆనాటి పాలకులు తెచ్చారని ఫైర్ అయ్యారు.2014-2019లో చేసిన ఒప్పందాలకు గత పాలకులు అర్థం లేకుండా చేశారన్న లోకేష్.. వారి ధన దాహానికి పారిశ్రామిక వేత్తలను ఇబ్బందులు పెట్టారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పరిశ్రమలు ఏర్పాటు పై దృష్టి పెట్టాం.. అశోక్ లేలాండ్ సంస్థ ముందుకు వచ్చి ప్లాంట్ నిర్మాణం చేసింది.. అత్యాధునిక సౌకర్యాలతో వివిధ రకాల బస్సులు తయారు చేస్తున్నారు.. వేలాది మందికి ఈ సంస్థ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయని తెలిపారు.. ప్రధాని ఆత్మనిర్భర్ భారత్ నినాదంతో అశోక్ లేలాండ్ సంస్థ విధానాలను అమలు చేస్తుందన్న ఆయన.. మచిలీపట్నంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు త్వరలో రానుందన్నారు.. ఇక, గత పది నెలల్లో ఏడు లక్షల కోట్లు పెట్టుబడులు ఏపీకి వచ్చాయని.. నాలుగు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయని వెల్లడించారు.ఇక, అసెంబ్లీలో యాభై శాతం కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు.. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తగా మంత్రులు అయిన వారే ఉన్నారని తెలిపారు మంత్రి నారా లోకేష్.. స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు పరిశ్రమలపై మంచి అవగాహన ఉందన్న ఆయన.. మల్లవల్లి పారిశ్రామికవాడలో ఇంకా అనేక పరిశ్రమలు వస్తాయని వెల్లడించారు.. ఇక్కడ ఎమ్మెల్యేగా వెంకట్రావు బాధ్యత తీసుకుంటారు.. అందరితో మాట్లాడతారని తెలిపారు.. అశోక్ లేలాండ్ సంస్థ స్ఫూర్తితో పారిశ్రామిక వేత్తలు చాలా మంది ఏపీకి వస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. ప్రతిభ ఉన్న యువతను గుర్తించి ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు ఎప్పుడూ మాకు చెబుతుంటారు.. అటువంటి




యువత ప్రతిభను మనమే వినియోగించుకునేలా ఇక్కడే వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని వ్యాఖ్యానించారు మంత్రి నారా లోకేష్.

# విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్రం నిధులు మంజూరు




ఆంధ్రప్రదేశ్‌కు శుభవార్త చెప్పింది కేంద్ర ప్రభుత్వం.. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల సీఎంపీ కోసం నిధులు మంజూరు చేసింది కేంద్రం.. రెండు మెట్రో ప్రాజెక్టులకు ఇచ్చిన మొబిలిటీ ప్లాన్ గడువు ఐదేళ్లు దాటిపోవడంతో.. తిరిగి మరోసారి ప్లాన్ రూపొందించాలని కోరింది సెంట్రల్ అర్బన్ ట్రాన్స్పోర్ట్ విభాగం.. అయితే, కేంద్రం సూచనలతో సీఎంపీ కోసం కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఎంపిక చేసింది ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్.. రెండు నగరాల్లో సమగ్ర మొబిలిటీ ప్లాన్ రూపకల్పన కోసం సిస్ట్ర ఎంవీఏ సంస్థ ఎంపిక చేశారు.. విశాఖలో 84.47 లక్షలు, విజయవాడలో 81.68 లక్షలతో ప్లాన్ రూపొందించనుంది సంస్థ.. ఆయా పనుల కోసం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేసింది సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం.కాగా, విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విదితమే.. విశాఖలో మొత్తంగా మూడు కారిడార్లలో ఈ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఆమోదం లభించింది.. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాదికి 34.4 కిలోమీటర్లు.. గురుద్వారా నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీసుకు 5.08 కిలో మీటర్లు.. తాడిచెట్ల పాలెం నుంచి చినవాల్తేర్ 6.75 కిలోమీటర్లు.. ఈ మూడు లైన్లు ఫేజ్ 1గాను కొమ్మాది నుంచి భోగాపురం వరకు 30.67 కిలోమీటర్లు రెండవ ఫేజ్ లోనూ పూర్తి చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. మొత్తం 76.9కిలోమీటర్లు మెట్రోరైల్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఇక, విజయవాడలో 66.15 కిలోమీట్ల నిడివితో మెట్రో రైల్ ప్రాజెక్టు రాబోతోంది.. మొదటి ఫేజ్ లో 38.4 కిలోమీటర్లు, రెండవ ఫేజ్ లో 27.75 కిలోమీటర్లు మెట్రో రైలు నిర్మాణం చేపట్టనున్నారు. ఇక, మొదటి ఫేజ్‌లో 1,152 కోట్ల రూపాయలతో భూసేకరణ చేయనుండగా.. రూ.11,009 కోట్లతో మెట్రో రైలు నిర్మాణం చేపట్టనున్నారు. గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్.. పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచ పెనమలూరు, పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతికి ఇలా మూడు కారిడార్లలో విజయవాడ మెట్రో రైల్ నిర్మాణం చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే.

# కీలక బిల్లుకు శాసనసభ ఆమోదం

### ద్రవ్య వినిమయ బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం
### ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లుకు గ్రీన్ సిగ్నల్

ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం తెలిపింది ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ.. ఈ రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే సునీత విలియమ్స్ కు అభినందనలు.. శుభాకాంక్షలు చెప్పింది శాసనసభ%ొ% సునీత విలియన్స్ జీవితం స్ఫూర్తి దాయకం అన్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. తర్వాత అసెంబ్లీ లో క్వశ్చన్ అవర్ ప్రారంభం అయింది.. సంచార పశువైద్యశాలలు%ొ% విశాఖ స్టీల్ ప్లాంట్ భూములలో. రైతులకు నష్టపరిహారం.. ఎమర్జెన్సీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యం..ఈ అంశలకు సంబంధించి చర్చ జరిగింది.. సంచార పశువైద్యశాలలకు సంబంధించి గత ప్రభుత్వంలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని సభ్యులు ప్రశ్నించారు.. దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.. ఉన్నత స్థాయి విచారణ జరిపిస్తామని మంత్రి అచ్చం నాయుడు హామీ ఇచ్చారు. ఇక, ఆంధ్రప్రదేశ్ లో సూపర్ స్పెషాలిటి వైద్యనికి సంబంధించి చర్చ జరిగింది.. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో మంచి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు మంత్రి సత్యకుమార్ ..క్యాన్సర్ కేర్ సెంటర్లు.. ట్రామా సెంటర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అయినప్పటికీ కూడా మెరుగైన వైద్యంపై దృష్టి పెడతామని సత్యకుమార్ చెప్పారు.. ఇవాళ ఏపీ అసెంబ్లీలో ఉపాధ్యాయ బదిలీల క్రమబద్ధీకరణ బిల్లు ప్రవేశపెట్టారు..ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది గతంలో ఉపాధ్యాయ బదిలీల్లో ఎలాంటి పారదర్శకత్వం ఉండేది కాదన్నారు మంత్రి లోకేష్.. బదిలీల్లో అనేక అవకతవకలు




జరిగాయి అన్నారు.. ఇలాంటి వాటిని అరికట్టి బదిలీల్లో పారదర్శకత తేవడం.. విద్యావిధానం అందుబాటులో ఉండేలా చూడడం కోసం ఈ బిల్లు తీసుకొచ్చాం అన్నారు మంత్రి లోకేష్.ఇవాళ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లు ప్రవేశపెట్టారు.. ఆల్రెడీ ఇప్పటికే బడ్జెట్ కు సంబంధించి చర్చ జరిగింది కాబట్టి ఈ బిల్లు పై ప్రత్యేక చర్చ అవసరం లేదని ఆర్థిక మంత్రి పృయ్యావుల సభకు తెలిపారు.. దీంతో ద్రవ్య వినిమయ బిల్లును ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించింది.. ఈ బిల్లు వల్ల. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అంటే ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి జీతాలు, బిల్లుల చెల్లింపులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీగా చెల్లింపులు జరగడానికి ఆస్కారం ఉంటుంది.. ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదం పొందిన తర్వాత అసెంబ్లీ రేపటికి వాయిదా పడింది.

# గర్భాశయానికి గండం!



గ్రామీణ మహిళల్లో ఉండే అవగాహన లేమి.. గర్భాశయానికి గండంగా మారుతున్నది. శస్త్రచికిత్సతో గర్భాశయాన్ని తొలగించుకుంటున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. దేశవ్యాప్తంగా దాదాపు ఐదుశాతం మంది మహిళలు.. రకరకాల కారణాలతో తమ గర్భాశయాన్ని తొలగించుకున్నట్లు తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. అవగాహన లేమి, నిరక్షరాస్యతతోపాటు దవాఖానల ధనదాహం కూడా ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. ముంబయిలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, న్యూఢిల్లీకి చెందిన పరిశోధకులు.. కుటుంబ ఆరోగ్య సర్వేలో నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామీణ-పట్టణ ప్రాంతాల్లో 25 నుంచి 49 ఏండ్ల మధ్య వయసు గల 4.5 లక్షల మంది మహిళలను పరిశీలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను జర్నల్ ఆఫ్ మెడికల్ ఎవిడెన్స్‌లో ప్రచురించారు. ఈ అధ్యయనం ప్రకారం.. 25 %-% 49 ఏండ్ల వయసుగల ప్రతి 100 మంది భారతీయ మహిళల్లో ఐదుగురు గర్భాశయ శస్త్రచికిత్స చేయించుకున్నారని తేల్చారు. వీరిలో అత్యధికంగా వ్యవసాయరంగంలో పనిచేసే మహిళలే 32 శాతం ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు బీహార్‌లో గర్భాశయ శస్త్రచికిత్స రేట్లు అధికంగా ఉన్నాయని సర్వే ప్రతినిధులు చెబుతున్నారు. ఇందుకుగల కారణాలు వెల్లడిస్తూ.. 'తక్కువ ఆదాయ వర్గాల్లోనే ఈ గర్భాశయ తొలగింపు శస్త్రచికిత్సలు అత్యధికంగా జరిగాయి. రుతుక్రమంపై ఉండే అపోహలు, జననేంద్రియ వ్యవస్థపై అవగాహన లేకపోవడం, శుభ్రత పాటించకపోవడం లాంటివి.. గ్రామీణ మహిళల్లో ^

# కిడ్స్ క్లబ్ ప్రీ స్కూల్ ప్రారంభం



**తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 17 :** న్యూ మధురా నగర్, అల్మాస్గూడ లో నూతనంగా ఏర్పాటు అయిన కిడ్స్ క్లబ్ ప్రీ స్కూల్ ను ముఖ్య అతిధిగా విచ్చేసిన టి.పి. సి. సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత ప్రారంభించారు. ఈ కార్యక్రమకి విచ్చేసిన ఉస్మానియా యూనివర్సిటీ జాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అవనగంటి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇలా ఒక స్కూల్ ను ఏర్పాటు చేయడం హర్షించాల్సిన విషయం అని నేటి సమాజం లో స్వయం శక్తి తో ఎదుగుతూ సమాజ అభ్యున్నతికై పాటుపడాలని పిల్లలకి మంచి విద్య బుద్దులు నేర్పుతు మంచి పేరు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ కాపు యాదయ్య, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాట్స్ పెన్నులు పంపిణీ



**కన్నాయిగూడెం : తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 17 :** ఈరోజు కన్నాయిగూడెం మండలంలో ముప్పనపల్లి గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ లో పదవ తరగతి పిల్లలకు ప్యాడ్స్, పెన్నులు, స్కేలు, పెన్సిల్స్ పంపిణి చేయడం జరిగిందన్నారు. కన్నాయిగూడెం మండల యువ నాయకుడు దుర్గం రాజ్ కుమార్ మాట్లాడుతూ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో చదువుతున్న టెన్త్ క్లాస్ పిల్లలకు ప్యాడ్స్, పెన్నులు, స్కేలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు ఎంతో ఉన్నత సాయికి రావాలని, అదే విధంగా మంచి జమార్కులు సాధించి మన కన్నాయిగూడెం మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ స్కూలు పేరు కూడా తీసుకురావాలన్నారు. అదేవిధంగా మీరున్నత స్థాయికి ఎదగాలని మా వంతు సాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ల ప్రశాంత్, దుర్గ, మహేందర్, జనగాం కిరణ్, జనగాం శనేస్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం ను కలిసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్, తెలంగాణ సేనా న్యూస్ 19 :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను విజయవంతంగా రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ముఖ్యంగా బడ్జెట్ లో దళితులకు, వెనుకబడిన తరగతులకు భారీగా నిధులు కేటాయించి వారి అభివృద్ధికి బాటలు వేసినందుకు గాను ఎమ్మెల్యే భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అభివృద్ధికి పెద్దపీట వేస్తూ...సంక్షేమాన్ని కూడా విస్మరించకుండా రెండింటినీ సమన్వయపరుస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్రాన్ని అన్ని రంగాలనూ అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# హిందు స్మశాన వాటికలో షెడ్, లేబర్ క్వార్టర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్ , తెలంగాణ సేనా న్యూస్ 19 :** మారేడ్ పల్లి లోని హిందూ స్మశాన వాటికలో స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన షెడ్ ను, అలాగే కమిటీ మెంబర్స్, దాతల సహాయంతో స్మశాన వాటిక వర్కర్స్ కోసం నిర్మించిన లేబర్ క్వార్టర్స్ ను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించా రు. ఈ సందర్భంగా గ్రేవ్ యార్డ్ కమిటి మెంబర్స్ తరపున వర్కర్స్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రేవ్ యార్డ్ ను అభివృద్ధి చేస్తున్న కమిటి సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఇతర గ్రేవ్ యార్డ్ లను కూడా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే, గ్రేవ్ యార్డ్ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు సంతోష్ యాదవ్, ఉమాశంకర్, జగ్గం మహేష్, నాగేష్ , బాబూరావు, శివ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో ఉధృతమైన సర్క్యులర్ వ్యతిరేక ఉద్యమం

## ఓయూ లో భారీ రాస్తారోకో, విద్యార్థి నేతల అరెస్ట్

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 19 :** ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో చేస్తున్న విద్యార్థులను అరెస్టు చేసి,నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు మాట్లాడుతూ విద్యా రంగంలో సమస్యలు పరిష్కరించాలని, యూనివర్సిటీలకు బడ్జెట్ లో నిధులు పెంచాలని, యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని, ఉస్మానియా యూనివర్సిటీ లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యమాలు నిర్వహిస్తున్న విద్యార్థి పోరాటాలను అణిచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్ కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఓయూ లో ఉద్యమాలను నిషేధిస్తూ విడుదల చేసిన సర్కులర్ ను తక్షణమే వాపస్ తీసుకోవాలి డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమానికి , మార్పు కోసం జరిగిన ఉద్యమానికి ప్రతీక ఉస్మానియా యూనివర్సిటీ అని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో వాయిస్ నిషేధిస్తే



తెలంగాణ ప్రజలకు ఆక్సిజన్ సరఫరా నిలిపివేసినట్లె అవుతుంది అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి విద్యా శాఖ మంత్రిగా ఉండి ఉస్మానియా యూనివర్సిటీ లో నిషేధాలు విధించడం అన్యాయమని అన్నారు. విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ ను వ్యతిరేకించే విధానాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలనుకుందా అనే విషయాన్ని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఓయూ విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి వైస్ ఛాన్సలర్ సమయం ఇవ్వాలని, సమస్యలపై విద్యార్థులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తే ఉద్యమాలు ఎందుకు ఉధృతం అవుతాయని ప్రశ్నించారు.వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో అనేక ఉద్యమాలు జరిగాయని, ఇటువంటి అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా కొట్లడిన చరిత్ర ఓయూ విద్యార్థుల సొంతమని అన్నారు. ఓయూలో అప్రజాస్వామికంగా విడుదల చేసిన సర్క్యులర్ ను తక్షణమే వాపస్ తీసుకోవాలి డిమాండ్ చేశారు.తెలంగాణ మేధావులు ,ప్రజా సంఘాలు, ప్రతి పక్షాలు, రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు ఓయూ క్యాంపస్ డెమోక్రసీ కాపాడటానికి ఓయూ విద్యార్థులు చేస్తున్న ఉద్యమానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.ఈ రాస్తారోకో సందర్భంగా అరెస్టయిన వారిలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, డి.బి.ఎస్.ఏ జంగిలి దర్శన్, బి.ఆర్.ఎస్.వి పెద్దమ్మ రమేష్, జంగయ్య, స్పోర్ట్స్ ఫెడరేషన్ శాగంటి రాజేష్, ఎస్.ఎస్.యూ మొగిలిపాక నవీన్, జే.వి.ఎస్ చేరాల వంశీ, బి.ఆర్.ఎస్.వి రాజేష్ నాయక్, మిథున్ ప్రసాద్, రామకృష్ణ, శివ, జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ నేతలు ఎం.వెంకటేష్, ఎస్.అంజి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో లెఫ్ట్,దళిత,బహుజన,గిరిజన,ఆదివాసీ, ఇండిపెండ్ సంఘాల నేతలు నాయకత్వం వహించారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించినందున జన్నారంలో బీసీ సంఘంచే కృతజ్ఞత సభ, సంబరాలు



**మంచిర్యాల, తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 19 :** గత దశాబ్దాల కాలంగా విద్య ఉద్యోగాల్లో చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో బీసీ సంఘాలు చేస్తున్న పోరాటాలు ఫలించి మొన్న 17వ తేదీన తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన నందున జన్నారం బీ సి సంఘం తరపున రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞత సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య గారు మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభలో బీసీ బిల్లు ఆమోదించినందుకు గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రివర్గ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు ఎమ్మెల్యేలకు ఇతర బిజెపి, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఏం ఐ ఎం, సిపిఐ పార్టీల శాసనసభ్యులకు నాయకులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. రేవంత్ రెడ్డి గారు బీసీ ఉద్యమానికి మద్దతు ప్రకటిస్తూ రిజర్వేషన్లు సాధించటానికి గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కూడా లేఖ రాసి బిసి బిల్లు గురించి మిమ్ములను కలిసి వినతి పత్రం అందజేయడానికి మాకు అవకాశం కల్పించవలసిందిగా కోరుతూ లేఖ రాసినందుకు రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. బస్టాండ్ సమీపంలోని తెలుగు తల్లి విగ్రహం వద్ద టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కె ఏ నర్సింలు గారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య గారు మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ గారు మాజీ సర్పంచ్ బూసనవేణి గంగాధర్ గౌడ్ గారు జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ గారు మాజీ ఎంపిటిసి రాగుల శంకర్ గారు జన్నారం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్ గారు ముదిరాజ్ సంఘం జన్నారం మండల ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి గారు ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం గారు దొనోజు శ్రీనివాస్ గారు మంచిర్యాల జిల్లా బీసీ సంఘం కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ గారు నాయి బ్రాహ్మణ సంఘం జన్నారం మండల మాజీ అధ్యక్ష కార్యదర్శులు కస్తులాపురి నాగేందర్ గారు గొల్లపల్లి రమణ గారు దర్జీ మేరు సంఘం అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గారు సంతోష్ గారు టూ వీలర్స్ మోటార్ సైకిల్ మెకానిక్స్ సంఘం అధ్యక్షుడు బాలిన మధుగారు. బావండ్లపెల్లి శ్రీనివాస్ గారు జక్కుల సత్తయ్య యాదవ్ గారు మ్యాకల కిరణ్ గారు.తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు మారిన, పరిస్థితులు మారని ఏంజీఎం హాస్పిటల్

**వరంగల్ జిల్లా న్యూస్ , తెలంగాణ సేన :** ఈ రోజు వరంగల్ లోని ఏంజీఎం హాస్పిటల్ ముందు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాలకులు మారిన, పరిస్థితులు మారని ఏంజీఎం హాస్పిటల్ పరిస్థితులపై చేపట్టిన మహా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి . అలాగే ఈ కార్యక్రమంలో బిపార్టీ రాష్ట్ర, జిల్లా, ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ఎంతో మంది పేదవారు నర్సంపేట ప్రాంతం నుండి వైద్యం కోసం ఎంజీఎం హాస్పిటల్ లో చేరడం జరుగుతుంది, కానీ హాస్పిటల్ లో కావలసిన సదుపాయాలు లేక హాస్పిటల్ లో పట్టించుకునే వారు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. పేద ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతూ వైద్యం కోసం ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్తే అక్కడ సరిగ్గా వైద్యం అందగా తమ ప్రాణాలను




అర చేతిలో పెట్టుకొని ఉండవలసి వస్తుందని మండిపడ్డారు. పేద ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతూ తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉంటూ ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్తే సరైన సదుపాయాలు లేక తన ప్రాణాలను ఎలా కాపాడుకోవాలని తెలియక పేద ప్రజలు ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయడం జరిగింది. కావున ఇప్పటికైనా ప్రజా పాలకులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది, లేనియెడల భారతీయ జనతా పార్టీ పక్షాన ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, చాడ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్, మరియు రాష్ట్ర, జిల్లా నాయకులు వివిధ మోర్చాల నాయకులు, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించండి

**ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించండి**

**సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు**

**సీనియర్ అసిస్టెంట్, ఫార్మాసిస్ట్ విధులకు గైర్హాజర్ పై ఆగ్రహం షోకాజ్ నోటీస్ జారీ**

**వలిగొండ పి హెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ**

**కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి , తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 19 :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు.బుధవారం రోజు వలిగొండ మండలం పి హెచ్ సి ని ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునే.లా అంకితభావంతో పని చేయాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఓ. పి రిజిస్టర్ ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.మానస సీనియర్ అసిస్టెంట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మానస సీనియర్ అసిస్టెంట్ కి షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. జగదీష్ ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.జగదీష్ ఫార్మసిస్ట్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బంది ని ఆదేశించారు.ఆసుపత్రి కి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మార్చి నెలలో 18 ఈడీడీలు ఉండగా ఒక్క డెలివరీలు మాత్రమే చేశారని ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి

## పదవ తరగతి విద్యార్థులకు సైకాలజిస్ట్ జ్యోతి రాజా సూచన

**బన్సీలాల్ పేట్, తెలంగాణ సేన న్యూస్, మార్చి 19 :** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయగలను అనే ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే తప్పకుండా మంచి మార్కులతో ప్రతి ఒక్కరు పాస్ అవుతారని ప్రముఖ సైకాలజిస్ట్ పి జ్యోతి రాజా అన్నారు. బుధవారం లాలాపేట్ లోని మార్కెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెయిన్ బో హోమ్స్ ప్రోగ్రాం, బ్లూ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు'భయం వీడితే జయం మనదే' ఉచిత అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు పరీక్షలంటే భయం ఎందుకు ?, మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి, చదివింది మరచిపోకుండా ఎలా గుర్తు పెట్టుకోవాలి అనే టెక్నిక్స్ వివరించారు. పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై విద్యార్థులకు పలు మెళుకువలను చెప్పారు. మనసులో ఉన్న భయాన్ని తొలగించి, ప్రశాంత వాతావరణంలో ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని ఆమె సూచించారు. జీవితంలో ఇంకా






చాలా పరీక్షలను ఎదుర్కోవాలని, ఎప్పుడూ పాజిటివ్ గా ఆలోచనలు ఉండాలని ఆమె విద్యార్థులకు ధైర్యం చెప్పారు. పరీక్షలు అయిపోయే వరకు సోషల్ మీడియా, టీవీ, సినిమాలకు దూరంగా ఉండాలని ఆమె అన్నారు.ఈ ప్రత్యేక శిబిరంలో బ్లూ ఫౌండేషన్ డైరెక్టర్ వి.క్రాంతి కిషోర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను అందజేసి ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఉపయోగపడే చక్కటి టెక్నిక్ లను చెప్పిన సైకాలజిస్ట్ పి. జ్యోతి రాజాను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ. ప్రతాప్ రెడ్డి సన్మానించి ధన్యవాదములు తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థులందరికీ హాల్ టికెట్ల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి రాజా నరసింహారావు,జర్నలిస్ట్ నర్సింగ్ రావు, రెయిన్ బో హోమ్స్ ప్రోగ్రాం, బ్లూ ఫౌండేషన్ సిబ్బంది డానియెల్, అనిత, వసంత, నీలిమ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


# ప్రభుత్వ భూములు కబ్జా

**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి కార్యాలయంలో డిబిఆర్పి నియోజకవర్గ ఇన్చార్జి రాపర్తి జగన్నాథం నర్సంపేట లోని ప్రభుత్వ భూములు 11 1/19 మాదన్నపేట రోడ్డు రామాను సూర్య దేవి పేరు మీద ఉండబడిన ప్రభుత్వ భూమి మరియు 702 మరియు మహబూబాబాద్ రోడ్డు 121 మరియు మల్లంపల్లి రోడ్డు 117 అంతేకాకుండా నర్సంపేటలోని ప్రభుత్వ భూములలో కబ్జాలు జరుగుతున్నాయి వాటి విషయములో గతము నుండి డిపిఆర్పి సంఘము నుండి ఎమ్మార్వోకు ఆర్డిఓ కి వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నాము కొత్తగా రీసెంట్లీ మాదన్నపేట రోడ్డులో గల రామానసూర్య దేవికి సంబంధించిన భూమిపైన రెండు పార్టీల వారు రాళ్లతో కొట్టుకోవడం అది టీవీలలో రావడం జరిగింది మరి అది ప్రభుత్వ భూములు కాబట్టి ప్రభుత్వ అధికారులు దాని వెంటనే సర్వే చేసి ప్రభుత్వ బోర్డు నాటాలని 121 సర్వే నంబర్లు గత కొంతకాలంగా చాలా మంది అక్కడ రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నారు అయినా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు కనుక భూములను వెంటనే సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా 702లో కొంతమంది ఈ




మధ్యనే భూకబ్జా చేసుకుని వెళ్తే చేస్తున్న విషయము నర్సంపేట ప్రజలందరికీ తెలుసు కనుక అధికారులు వెంటనే ఈ మూడు సర్వే నంబర్లు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని మా డి బి ఆర్ పి సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో అల్లం రాజక్క కోడిపాక మొగిలి గండికోట సమ్మక్క రాపోలు ఎంకన్న భాధవత సక్రు ఇమ్మడి చెందను తదితరులు పాల్గొన్నారు.

# భాషే కదా వ్యక్తిత్వ దర్పణం!



ప్రపంచంలో రకరకాల మనుషులుంటారన్నది అందరికీ అనుభవమే! అయితే, మామూలు వాళ్లను వదిలేస్తే, రెండురకాల మనుషుల గురించి అందరూ మాట్లాడుకుంటారు. చాలా సంస్కారవంతులు, పూర్తిగా సంస్కారహీనులు. వీరిద్దరు కూడా పక్కవారిని ఎప్పటికప్పుడు ఆశ్చర్యానికి గురిచేస్తూనే ఉంటారు. మొదటిరకం మనుషులు తమ స్నేహశీలత్వంతో, తమ ఆహ్లాదకరమైన మాటలతో, ఇతరుల పట్ల ఉన్న ఆదరం, గౌరవం తమ ప్రవర్తనలో ప్రకటిస్తూ అందరికీ ఇష్టులవుతారు. ఇంక రెండోరకం మనుష్యులు తమ కరకు మాటలతో శత్రువుల్లాగా ప్రవర్తిస్తూ సామాన్యుడు కూడా అసహ్యించుకునే పరిస్థితి తెచ్చుకుంటారు. నిజానికి సామాన్యుల కంటే నాయకులనే వారికి ఉత్తమ వ్యక్తిత్వం ఉండాలి. అప్పుడే వారు ప్రజలను సరైన రీతిలో నడపగలుగుతారు. మరి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని సంపాదించిన వారు (అది ఎట్లా సంపాదించారో అందరికీ తెలియకపోవచ్చు) ఎలా ఉండాలి? ఎంత సంస్కారవంతమైన వ్యక్తిత్వం, శుద్ధమైన వాక్కు ఉండాలి? పక్కవారిని గౌరవించే అలవాటు లేకపోయినా, తను సంపాదించిన స్థాయినైనా గౌరవించాలి కదా! మరి అలా లేకపోతే ఆయనను ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలి? ఆ పదవికి కూడా కళంకం ఆపాదిస్తున్న ఆ ముఖ్యమంత్రిని ఇంకా భరించాలా? ఈ విషయం సామాన్య ప్రజలే కాక, ఆయన సహచరులు, వారికి ఈ పదవిని కట్టబెట్టిన పార్టీ పెద్దలు నిశితంగా ఆలోచించవలసిన సమయం వచ్చింది.

ఒక భాష అనేది దానిలోని సామెతలు, జాతీయాలను బట్టి గొప్పదని తెలుస్తుంది. మరి మన తెలుగులో ఈ పరిస్థితిని వర్ణించగలిగిన సామెతలున్నాయా చూద్దాం!

'కనకపు సింహాసనమున
శునకము గూర్చుండ బెట్టి శుభలగ్నమునం
దొనరగ బట్టము గట్టిన
వెనుకటి గుణ మేల మాను వినరా సుమతీ!'

దీని అర్థం ఇది. ఒక శుభ
ముహూర్తాన కుక్కనొక దానిని తెచ్చి బంగారు సింహాసనం మీద కూర్చోబెట్టి, శాస్త్రోక్తంగా దానికి పట్టాభిషేకం చేసినా, దాని గుణాలు, ప్రవర్తన మారుతాయా? అలాగే ఒక నీచుడిని అందరూ గౌరవంగా చూసినా వాడు నీచ గుణాన్ని వదులుకుంటాడా? వదులుకోడు. ఎప్పటికీ
అలాగే ఉంటాడు. ఇంకొక పద్యం
కూడా బాగుటుంది.

"ఎలుకతోలు తెచ్చి ఏడాది ఉతికినా
నలుపు నలుపే కానీ తెలుపు కాదు,
కొయ్యబొమ్మదెచ్చి కొట్టినా బలుకునా?
విశ్వదాభిరామ వినురవేమ!"

దీని అర్థం చెప్పక్కరలేదు కదా! చాలా తేలిక పద్యం ఇది. ఇంకొకటి ఇప్పటి మనస్తత్వానికి సరిగ్గా సరిపోతుంది.


'తివిరి యిసుమున తైలంబు తీయవచ్చు,
దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు!
చేరి మూరు?ల మనసు రంజింపరాదు'
%-% భర్తృహరి.

చాలా ప్రయత్నం చేస్తే ఒక్కటి తప్ప కష్టమైనవేమైనా సాధించవచ్చు. ఇసుక నుంచి నూనె తియ్యొచ్చు, ఎండమావులలోని నీరు త్రాగవచ్చుబీ సృష్టిలో కుందేటికి కొమ్ములు లేకపోయినా, ఏ భగవంతుడికో తపస్సు చేసి అది కూడా సంపాదించవచ్చు. మస్తిష్కం నిండా మూర?త్వం మాత్రమే ఉన్నవాడిని ఎన్నటికీ ఒక్క అణు లేశం కూడా ఎవరూ మార్చలేరు, వాడు మారలేడు, మారడు. ఇది పై పద్యం అర్థం. ఇప్పుడు నిజ జీవితంలో మన రాష్ట్రంలో చూస్తున్న దృశ్యం వల్ల ఈ మహానుభావుల పద్యాలన్నీ గుర్తొస్తున్నాయి. ఎంత నిజాలు దాగున్నాయి ఈ పద్యాలలో! కేసీఆర్ 2024 డిసెంబర్‌లో ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రైన వ్యక్తికి సమయమిచ్చి చూడాలని ఒక ఏడాది పాటు మౌనం పాటిస్తే, ఆ ఏడాది ప్రజలంతా ఒక్కొక్క నెలలో కొన్ని కొత్త తిట్లు, శాపనార్థాలు నేర్చుకోగలిగారు. మరి తెలుగులో ఇన్ని వాడేసిన వారికి ఒక్క సలహా ఇవ్వవచ్చు. భమిడిపాటి కామేశ్వరరావు అనే రచయిత 'సిమాలమ్మ' అనే కథలో (కథ పెద్దదే లెండి) తెలుగులో ఉన్న తిట్లన్నీ రాశారు. సిమాలమ్మ అన్న ఒక వృద్ధురాలు పొద్దున్నే బయల్దేరి ఊరంతా చుట్టివస్తూ ఒక్కొక్కళ్లని తిట్టే తిట్లన్ని ఉంటాయి అందులో. ముఖ్యమంత్రి కార్యాలయం వారు తమ నాయకుడికి కొత్త పదాలిచ్చి సహాయం చెయ్యాలనుకుంటే, బహుశా రాజమండ్రిలో గానీ, విజయవాడలో గానీ ఆ పుస్తకం దొరకవచ్చు. అది తెప్పిస్తే మిగతా నాలుగేండ్లు కూడా పాలన జోలికి పోకుండా మన ముఖ్యమంత్రికి కాలక్షేపమవుతుంది. ప్రజలందరూ ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాలి. సృష్టికర్త జంతువులన్నింటికీ ఒక్కొక్క రకమైన ఆయుధాన్ని వాటి శరీరం మీదే అమర్చా డు. కానీ, మనిషికి ఆయన ఇచ్చిన వరం భాష. దానిని దుర్వినియోగం చేసినా, అనుచితంగా ఉపయోగించినా అది వాడిన వారి మీదికే ఆయుధమై తిరగబడుతుంది. శిశుపాలుడి వంద తిట్లు కృష్ణుడి చక్రంలో వెయ్యి ములుకులై శిశుపాలుడిని అం తం చేశాయి. త్రికరణ శుద్ధి-మనిషికి ఉండాల్సిన లక్షణం. దీనిలో మంచి ఆలోచన, ఆహ్లాదకరమైన భాష, ఆచరణాత్మక లక్షణం ఉండాలి.

## లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్‌తో ప్రధాని మోదీ పాడ్‌కాస్ట్.. వీడియో షేర్ చేసిన ట్రంప్

అమెరికాకు చెందిన కృత్రిమ మేధ (ఏఐ) పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్ పాడ్‌కాస్ట్ లో ప్రధాని మోదీ పాల్గొన్న సంగతి తెలిసిందే. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ పాడ్‌కాస్ట్‌లో మోదీ పలు అంశాలపై మాట్లాడారు. భారత్-చైనా మధ్య వైరుధ్యాలు, రష్యా-ఉక్రెయిన్ సమస్యకు పరిష్కారం వంటి అనేక విషయాలపై మాట్లాడారు. తన స్నేహితుడు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి కూడా ఈ ఇంటర్వ్యూలో మోదీ ప్రస్తావించారు. ట్రంప్ హుషారైన, దృఢసంకల్పం గల నేత అని కొనియాడారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్‌కు అమెరికా అభివృద్ధిపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఉందన్నారు. ఇక లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్‌తో మోదీ పాడ్‌కాస్ట్ వీడియోను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షేర్ చేశారు. తన సొంత సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో వీడియోను పంచుకున్నారు.

### శాంతికి ప్రయత్నించిన ప్రతిసారి ద్రోహమే ఎదురైంది..



పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌తో శాంతిని నెలకొల్పడానికి భారత్ ప్రయత్నం చేసినప్పుడల్లా శత్రుత్వం, ద్రోహమే ఎదురైందని చెప్పారు. ఇరుదేశాల మధ్య శాంతి నెలకొనాలన్న ఆశతోనే తొలిసారిగా 2014లో తన ప్రమాణ స్వీకారోత్సవానికి అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించినట్టు చెప్పారు. ఆ దేశంలో జరుగుతున్న ఉగ్రవాద కార్యకలాపాలు, అశాంతి పరిస్థితులకు ఎంతోమంది అమాయకులు సమిధలవుతున్నారన్నారు. వాటితో ఆ దేశ ప్రజలు కూడా విసుగు చెందారన్నారు. శాంతి, సామరస్యాలే తమ విదేశాంగ విధానమని ఇప్పటికే పలు అంతర్జాతీయ వేదికలలో భారత్ తన వైఖరి స్పష్టం చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపర్చుకునే బాధ్యత పాక్‌పైనే ఉందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు, తనకు మధ్య పరస్పర విశ్వాసం ఉందని, అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని తాము భావిస్తామని, అదే తమను బాగా కనెక్ట్ చేసిందని చెప్పారు.

### తప్పుడు కథనాలతో ఇరికించాలనుకున్నారు

2002లో గుజరాత్‌లో గోద్రా అల్లర్ల అనంతరం అప్పట్లో కేంద్రంలో ఉన్న ప్రత్యర్థి పార్టీలు తప్పుడు కథనాల ద్వారా తనను శిక్షించాలని ప్రయత్నించాయని, కానీ కోర్టులు తనకు విముక్తి కల్పించాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ నుంచి జీవిత విలువలు నేర్చుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఇంత పవిత్రమైన సంస్థలో తానూ భాగస్వామి అయినందుకు అదృష్టవంతుడినని అన్నారు. ఇప్పుడు ప్రపంచంలో విస్తృతంగా ప్రచారం పొందుతున్న కృత్రిమ మేధ సాంకేతికత గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ ఇది చాలా శక్తివంతమైనదని అన్నారు. అయితే అది మానవ మేధస్సు ఊహల లోతుకు ఎప్పటికీ సరిపోలకపోవచ్చునని అన్నారు

### యుద్ధంతో పరిష్కారం రాదు


ప్రస్తుత రష్యా-ఉక్రెయిన్ సంక్షోభానికి యుద్ధం ద్వారా ఎన్నడూ పరిష్కారం లభించదని, ఇరు వర్గాలు చర్చలకు కూర్చున్నప్పుడు అది సమసిపోతుందని అన్నారు. తనకు రెండు దేశాల అధ్యక్షులతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. చైనా దేశంతో మనకు ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ చర్చలకే తాను ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. ఇరు దేశాలు ఆరోగ్యకరమైన పోటీతత్వంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని ప్రధాన మోదీ ఆకాంక్షించారు.

# అన్నమయ్య వరప్రసాది.. సంకీర్తనోద్యాన విహారి



జీవితంలో ఇష్టపడిన దానికోసం మనసారా కష్టపడాలి. అలా ఇష్టపడినప్పుడే ఏ కష్టాన్నైనా భరించగలం. ఆపైన కష్టపడినప్పుడే మనకు ఇష్టమైనదాన్ని సాధించగలం. సంగీతమూ అంతే. సాధన చేయాలి. సేవన చేయాలి. భావన చేయాలి. శోధన చేయాలి. అప్పుడే, సంగీత కళాకారుడికి సంపూర్ణత్వం సిద్ధిస్తుంది. అలా సిద్ధి పొందినవారే ఒక ఘంటసాలగానో, సుశీలగానో, సాలూరి రాజేశ్వర్‌రావు గానో, బాల సరస్వతీదేవి గానో, బాల మురళీగానో, నేదునూరిగానో, చిత్తరంజన్ గానో, బాలకృష్ణ ప్రసాద్‌గానో పరిణతి చెందిన సప్తస్వర వ్యక్తిత్వాలై సాక్షాత్కరిస్తారు. సంగీత ప్రియుల ఆరాధ్య దైవాలవుతారు. జీవితంలో వెలుగు నీడల మధ్య- ఆ సన్నని కాల్దారి మీద నడిచిన వ్యక్తి బాలకృష్ణ ప్రసాద్. వెన్నెల వేళలూ చూశాడు. చీకటి రేయిలనూ కడచాడు. ఆ దారిలో ఎదురైన అనేక అనుభవాలు అతని చూపుల్లో వినిపిస్తాయి. ఎన్నో అనుభూతులు అతని మాటల్లో కనిపిస్తాయి. ఆ అనుభవాల ఆనందాలూ, అనుభూతుల పరిమళాలూ అతని 'పసి' నవ్వుల్లో దోగాడుతుంటాయి. అందుకే, బాలకృష్ణ ప్రసాద్ పాట వినడం ఒక అనుభవమే కాదు, ఒక మనోహరమైన అనుభూతిలోకి మేల్కొనడం. ఒక అద్వితీయ ఆధ్యాత్మిక సంగీత సభలో పాల్గొనడం. సంగీత సాహిత్యాల పరిధులెరిగి రాగ సౌరభం చెడకుండా, భావ సౌకుమార్యం పోకుండా స్వచ్ఛమైన, శుద్ధమైన ఉచ్ఛారణతో ప్రతి పదాన్నీ ఆ రాగ స్పర్శతో పాడే విశిష్ట శైలి తీరే-బాలకృష్ణ. ఆ రాగాల వనమాలి పేరే-బాలకృష్ణ. రాగం తానై, భావం తానై.. లయలో సంచరించే నైపుణ్యంతో కూడిన ఏకాగ్రత తప్ప, భావ సౌందర్యాన్ని మరుగునపరిచే అనవసర విన్యాసాలూ, మరే భేషజాలూ అతని పాటలో వినిపించవు. శబ్ద సౌందర్యం, స్వర సౌష్ఠవం తెలిసినవాడుగనకే భావ సౌమ్యం అతనికి అలవడింది. సంగీత సౌకుమార్యాన్నీ, సాహిత్య సౌరభాన్నీ ఆత్మలో నింపుకొన్నాడుగనకే-సప్తస్వర వేదం అతని గొంతులో స్థిరపడింది. సుతారం, సుతిమెత్తన, మార్దవం, హాయి అనే పదాలకు పర్యాయపదమై తెలుగువారి అంతరంగాల్లో ఆధ్యాత్మిక స్వర దీపాలు వెలిగించిన భావుకుడూ, నిత్య సాధకుడూ, ఆత్మశోధకుడూ, గాయకుడూ, వాగ్గేయకారుడూ మా గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్. అన్నమయ్య సంకీర్తనా ప్రచార యజ్ఞంలో-వేటూరి ప్రభాకర శాస్త్రిగారూ, అలానే ఆ కీర్తనలను మొదట స్వరపరిచి తెలుగువారికి సమర్పించిన రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ గారు ప్రాతఃస్మరణీయులు. బాలాంత్రపు రజనీకాంతరావు గారూ, మర్ల సూర్యనారాయణ మూర్తి గారూ, మల్లిక్ గారూ, నేదునూరి కృష్ణమూర్తి గారూ, అలానే-అనేక ఉత్తర దక్షిణాది వాగ్గేయకారుల రచనలతో పాటు అన్నమాచార్యుల వారి రచనలను కూడా స్వరసహితంగా గ్రంథస్థం చేసిన మంచాళ జగన్నాథరావుగారూ, కామిశెట్టి శ్రీనివాసులు గారూ చిరస్మరణీయులు. అన్నమయ్య పదాలను జన బాహుళ్యానికి చేరువగా తీసుకువెళ్లడంలో వీరి పాత్ర, కృషి వందనీయం. ఈ వరుసలో బాలకృష్ణ ప్రసాద్‌కు కూడా ఒక విశిష్ట స్థానం ఉందనడం అతిశయోక్తి కాదు. తన గురువుగారైన నేదునూరి బాణీలు కూడా బాలకృష్ణ కంఠంలో అందంగా, లలితంగా ఒదిగిపోయి అన్నమయ్య భావ చిత్రాలకు సజీవాకృతినిచ్చాయి. శాస్త్రీయ, లలిత, జానపద రీతుల్లో బాలకృష్ణ ప్రసాద్ స్వయంగా స్వరాలద్ది గానం చేసిన అన్నమాచార్యుల వారి అనేక సంకీర్తనలు విశేష జనాదరణ పొంది ఇప్పటికీ అనేక వర్ధమాన గాయనీ గాయకుల పెదవులపై మసలుతూనే ఉన్నాయి. అసలు అన్నమయ్యకూ బాలకృష్ణ ప్రసాదుకూ- మట్టికీ, మనిషికీ.. వానకూ, నేలకూ ఉన్న బాంధవ్యం ఏదో ఉందనిపిస్తుంది నాకు. చినుకు నేలను తాకగానే గుబాళించే మట్టి పరిమళం అందరికీ అనుభవైకవేద్యమే. అలానే, తెలుగు నేల నుంచి వెలువడిన స్వచ్ఛమైన స్వరరాగ సుధారస మాధుర్యం ఏదో అతని పాటలో ఎగసి వినగానే ఆ సొగసు మనసులను ఆవరించుకొని వశపరుచుకొంటుంది. తండ్రి చెయ్యి పట్టుకొని పిల్లాడిని బడికి నడిపించినట్టు ఈతని పాట మనసులను ఆకట్టుకొని నా వంటి 'నాస్తికుడిలాంటి' వాడికి కూడా భగవంతునిపై ధ్యాస మళ్లించి, ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయిస్తుంది. దేవుడనే ఊహ నమ్మినవారికి ఆలాపన.. నమ్మనివారికి ఆలోచన. ఉన్నాడనుకున్నవారికి ఈతని పాట-ఒక పథం అయితే, లేదనుకున్నవారికి అదొక-పాఠం. సంగీత పాఠం. అంతే. సంగీత సాహిత్యాలను ఉపాసించాడుగనకే ఆ రెంటి పరిధులూ తెలిసి సాగే అతని స్వర విన్యాసంలో విషయ పరిజ్ఞానం ప్రస్ఫుటంగా వెల్లడవుతుంది. నాద సాక్షాత్కారం కలిగింది గనకే అన్నమయ్యను అంతరంగ రంగంపై ప్రతిష్ఠించుకొని ఆ పద కవితా పితామహుని ఆంతర్యాన్నెరిగిన తన్మయత్వంతో పాడతాడు. తన పాటతో పరిసరాలనూ, శ్రోతల హృదయాలనూ సునాదమయం చేస్తాడు. అదీ అతని గానం సాధించిన పరమార్థం. అందుకే, అతని చేరువ సరస్వతి సన్నిధానం. అతనికి మాత్రం చిత్తజ గురుడు అన్నమయ్యే నిధీ, నిధానం. అందుకే, అంటానూ బాలకృష్ణ ప్రసాద్ అన్నమయ్య పదాలతో శ్రీపతి సన్నిధికి దారిచూపే సంగీత రాయబారీ, అన్నమాచార్యుల వారు అందించిన తిరువేదాన్ని సామాన్యుల వరకూ చేరవేయడానికి దేశాటనం చేసిన ఆధ్యాత్మిక బాటసారీ అని. అన్నమయ్య సంకీర్తనలను- ఆరాధించి, పరిశీలించి, విశ్లేషించి దోషరహితంగా చందోబద్ధ న్యాయాన్ని పాటిస్తూ తన్మయుడై, చిన్మయుడై సాహిత్య భావాన్ని బట్టి లలితంగా, శాస్త్రీయంగా, జనరంజకంగా, మనోరంజకంగా, చిత్తరంజకంగా ఆలపించే గాత్రధారీ, అన్నమయ్య పద సంకీర్తనలకు విస్తృత ప్రాచుర్యం కలిగించిన ముఖ్య పాత్రధారీ, సూత్రధారీ %-% శ్రీమాన్ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్. శబ్దానికి ఉన్న శక్తీ.. నిశ్శబ్దానికి ఉన్న పటిమా తెలుసు గనకే చిరునవ్వుతో భాషించడం అలవడింది. మాటలనూ, భాషనూ పొదుపుగా వాడుతూ నొసలు చిట్లించేవారికీ, చెవులుకొరికే వారికీ తన పాటతోనే జవాబు చెప్పే పాటవం అతనిది. తాను నేర్చుకున్న సంగీతం మీదా, నేర్పిన గురువుల పట్లా అచంచల భక్తి కలిగిన సాధకుడు. తన పెదవులపై రాగరంజితాలై కదిలే 'పదాల'పై ప్రగాఢ అనురక్తి కలిగిన శోధకుడు. నాలాంటి ఎందరికో జ్ఞాన దానం చేసిన బోధకుడు. చెదరని విశ్వాసంతో పరమాత్మను కొలిచే ఆస్తికుడు బాలకృష్ణ ప్రసాద్. తనకు జీవితాన్నీ, జీవనాన్నీ కరుణించిన సంగీత సాహిత్యాలపై విధేయతా, నడవడికలో నమ్రతా, ఆత్మ విమర్శ చేసుకోగలిగిన కుశాగ్ర బుద్ధీ, తాను చేపట్టిన అన్నమయ్య సారస్వత ప్రచార యజ్ఞంపై చిత్తశుద్ధి కలిగిన నిత్య అభ్యాస యోగి- బాలకృష్ణ ప్రసాద్. ఆత్మీయంగా పలకరించే చూపూ, కుశలం అడిగే చిరునవ్వూ, అరమరికలు లేని కలుపు గోలుతనం, మాటల్లో మెత్తదనం, నడకలో నిదానం, నడతలో పూర్ణత్వం, సుత్తిమెత్తని హాస్యం %-% అతని ప్రత్యేకతలు. ఏదో ఒక రాగంలో పాడే పాటకూ.. రచయిత అంతరంగాన్ని శోధించి, సాహిత్యాత్మను ఆవిష్కరించే పాటకూ తేడా బాలకృష్ణ పాటలో వినిపిస్తుంది. మోతాదు మించిన శాస్త్ర ప్రకర్ష కర్ణరంజకం, మనోరంజకం కాదనేది బాలకృష్ణ గాయకులకు తన పాట ద్వారా ఇచ్చిన సందేశం. గత నలభై ఏండ్లలో కొన్ని పురస్కారాలూ, మరికాసిని బిరుదులతో బాలకృష్ణ ప్రసాద్ పాటా, పేరూ తెలుగు రాష్ట్రాల్లోనే కాక ఇతర ప్రాంతాల్లో కూడా వ్యాపించి అతనికి మంచి గుర్తింపు వచ్చింది. ఈ ఆమని సొబగుల పాటను ప్రేమించి ఏమని పొగడుదుమే! అనుకున్నవారెందరో. అతని పాటనీ, పాడే విధానాన్నీ అనుసరించేవారూ, అనుకరించేవారూ మరెందరో. శిష్యులూ, ప్రశిష్యులూ, గాయనీ గాయకులూ, అభిమానులూ అనేకం. అయితే, గమనించాల్సింది ఏమంటే మొన్న ఈ లౌకిక ప్రపంచం నుంచి నిష్క్రమించేవరకూ అతని అడుగు నేల మీదనే ఉన్నది. ఇలాగే పాడుతూ బతుకాలని ఉంది అందుకే పుట్టాలీ మళ్లీ మళ్లీ అని బాలకృష్ణ ప్రసాద్ రాసి పాడిన లలిత గీతం ఒక మరవలేని జ్ఞాపకం. అదేమోగానీ, అతని పాటలు వినడమే కాదు, అతనితో నా రచనలూ, స్వర రచనలూ పాడించిన నాకు బాలకృష్ణ పాట వినడానికే మళ్లీ మళ్లీ పుట్టాలనిపించడం-కాస్త అతిశయోక్తిగా ధ్వనించే నిజం. నా ఆత్మబంధువు, సోదరుడు, చిన్ననాటి చెలికాడు బాలకృష్ణ ప్రసాద్ ఇంక మన మధ్య లేరన్నది నిజం. అయితే, అతని పాట ఆ సూర్యచంద్రతారార్కం ఉంటుందనేది కూడా నిజం. స్వస్తి.

# దళితోద్యమ దార్శనికుడు




'మాకొద్దీ నల్ల దొరతనం' అంటూ అంటరానితనంపై పోరు సలిపిన తొలితరం దళిత కవి కుసుమ ధర్మన్న. తన కలంతో, గళంతో ఏక కాలంలో అంటరానితనంపై పోరు సలిపిన కవి. సంఘ సంస్కరణ అభిలాష కలిగిన ఆయన అంబేద్కర్ నుంచి స్ఫూర్తి పొందారు. 'మాకొద్దీ నల్ల దొరతనం' అంటూ నినదించిన ఆయన జాతిని మేల్కొల్పే దిశగా ఎన్నో రచనలు చేశారు. నిమ్న జాతి ముక్తి తరంగిణి, నల్ల దొరతనం, హరిజన శతకం వంటివి ఆయన కలం నుంచి జాలువారినవే. రాజమహేంద్రవరంలోని లక్ష్మీవారపుపేటలో కుసుమ నాగమ్మ-వీరస్వామి, దంపతులకు 1900 మార్చి 17న జన్మించాడు. వైద్య విద్వాన్, సంస్కృతం, ఆంధ్రం, ఆంగ్లం, హిందీ, ఉర్దూలలో పాండిత్యం కలిగిన వ్యక్తి. నిమ్న జాతి, ముక్తి తరంగిణి, నల్ల దొరతనం, హరిజన శతకం, మాకొద్దీ నల్ల దొరతనం వంటి రచనలు చేశారు. చదువుకున్న రోజుల్లోనే సంఘసంస్కరణ అభిలాష కలిగి కందుకూరి వీరేశలింగం చేత ప్రభావితమయ్యారు. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నుంచి స్ఫూర్తి పొంది, అంటరానితనాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో తపించిన తొలితరం దళిత కవి ధర్మన్న. రాజమహేంద్రవరం కార్యక్షేత్రంగా జాతీయోద్యమకాలంలో దళితుల కోసం పొలికేక వేసిన కుసుమ ధర్మన్న 1900లో పుట్టి 1945, ఏప్రిల్ 17న కన్ను మూశారు. అటు దేశానికీ, ఇటు దళిత జాతికి తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి. సాంఘిక, సాంస్కృతిక, సాహితీ రంగాల్లో ఆయన వేసిన ముద్ర అనితర సాధ్యమైంది. బహుముఖీనమైన ధర్మన్న ప్రతిభ ప్రధానంగా ఐదు మార్గాల్లో విస్తరించింది. వైద్యరంగం, సాహిత్య సృజన, కళారంగం, పత్రిక నిర్వహణ, వాక్చాతుర్యం%ొ% ఈ పంచ గుణాలతో ధర్మన్న ఆనాటి సమాజాన్ని, ముఖ్యంగా దళిత జాతిని ఉత్తేజపరిచాడు. వైద్య విద్వాన్ పరీక్ష ఉత్తీర్ణుడైనా ధర్మన్న తను నేర్చిన వైద్యాన్ని సమాజం కన్నెత్తి చూడ నిరాకరించిన గ్రామీణులకు పేద దళితులకు అందించిన ప్రజా వైద్యుడు. ఆధునిక ప్రజా వాగ్గేయకారుడు ధర్మన్న తొలి రోజుల్లో గాంధీ సిద్ధాంతాల వైపు చూసి దళిత విముక్తికి అంబేద్కరే శరణ్యమని నమ్మి ఆయన సిద్ధాంతాలను ప్రచారం చేశాడు. జయభేరి పత్రికను స్థాపించిన తొలి దళిత పత్రిక సంపాదకుడు కుసుమ ధర్మన్న. 1925 నుంచి ఆంధ్ర దేశంలో అనేక ప్రాంతాల్లో జరిగిన అఖిలాంధ్ర మహాసభల్లో ధర్మన్న ఆలోచనాత్మకమైన, ఉద్వేగమైన ప్రసంగాలు ఎన్నో చేశాడు. ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో కవిగా, రచయితగా కుసుమ ధర్మన్న స్థానం అద్వితీయమైనది. దళిత పోరాట చరిత్రలోను ఆయనకు ఆయనే సాటి. అందుకే, వారి ఆశయాలను ఆలోచనలను, ఉద్యమ స్ఫూర్తిని, సామాజిక సేవను, సమతా వాదాన్ని, నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో తను చేసినటువంటి రచనలు, సేవలు నేటికీ చిరస్థాయిగా నిలిచే ఉన్నాయి.

# ఇండియాకు రావాలంటూ ఆహ్వానం



భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు.. ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. ఇండియాను విజిట్ చేయాలని ఆయన ఆ లేఖలో ఆస్ట్రోనాట్ సునీతాను కోరారు. సుమారు 9 నెలల పాటు అంతరిక్ష కేంద్రంలో ఉన్న సునీతా విలియమ్స్.. ఇవాళ స్పేస్ స్టేషన్ నుంచి భూమిపైకి తిరుగు ప్రయాణమైంది. ఆస్ట్రోనాట్ సునీతాతో పాటు విల్మోర్.. మరో ఇద్దరు కూడా డ్రాగన్ క్యాప్సూల్‌లో భూమికి వస్తున్నారు. మార్చి ఒకటో తేదీన సునీతా విలియమ్స్‌కు మోదీ లేఖ రాసినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. గత ఏడాది జూన్ నుంచి స్పేస్ స్టేషన్‌లో చిక్కుకున్న ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్ బాగోగుల గురించి తన అమెరికా పర్యటనలో అడిగి తెలుసుకున్నట్లు ఆ లేఖలో ప్రధాని చెప్పారు. వేల మైళ్ల దూరంలో ఉన్నా.. నువ్వు మా గుండెలకు దగ్గరగా ఉన్నట్లు ఆ లేఖలో మోదీ తెలిపారు. నీ ఆరోగ్యం కోసం భారతీయులు ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. నువ్వు చేపట్టిన మిషన్‌లో కూడా సక్సెస్ కావాలని భావిస్తున్నట్లు చెప్పారు. సునీతా సురక్షితంగా తిరిగి రావాలని ప్రపంచం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నదని, తమ లేఖ 140 కోట్ల భారతీయుల మనోగతాన్ని వ్యక్తం చేస్తుందని మోదీ పేర్కొన్నారు. ఆస్ట్రోనాట్ మైక్ మాసిమినో ద్వారా ఆ లేఖను పంపారు. సునీతాకు మద్దతు ప్రకటిస్తూ ఆమె పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. సురక్షితంగా సునీతా తిరిగి రావాలని, దేశం ఆమెకు అండగా ఉంటుందన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్, బైడెన్‌లను కలిసినప్పుడు సునీత ఆరోగ్యం, యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నట్లు లేఖలో మోదీ తెలిపారు.

# మార్చి 24 నుంచి అమలు



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనాన్ని టీటీడీ కల్పించనుంది. ఈ విధానం మార్చి 24 నుండి అమల్లోకి రానుంది. ఇందులో భాగంగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుండి సిఫార్సు లేఖలను ఆది, సోమవారాల్లో మాత్రమే స్వీకరించడం జరుగుతుంది. అదేవిధంగా రూ. 300 దర్శనం టికెట్లకు సంబంధించి సిఫార్సు లేఖలను బుధ, గురువారాలలో మాత్రమే స్వీకరించడం జరుగుతుందని తెలియజేయడమైనది. (ఒకరికి ఒక సిఫార్సు లేఖను మాత్రమే 06 మందికి మించకుండా స్వీకరించడం జరుగుతుంది). ఇప్పటివరకు సోమవారం విఐపి బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఆంధ్ర ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫార్సు లేఖలు ఇకపై శనివారం నాడు (ఆదివారం దర్శనం కొరకు) స్వీకరించబడతాయి. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలను, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘంగా చర్చించిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం టిటిడి ఈ మేరకు నిర్ణయించింది. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని టీటీడీకి సహకరించవలసిందిగా కోరడమైనది.

# 15 లక్షల కోట్లు పెరిగిన సంపద

- గత ఐదు రోజుల్లో పరుగులు పెట్టిన మార్కెట్ క్యాప్
- వరుస లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు
- ఒక్కరోజే సెన్సెక్స్ 810, నిఫ్టీ 241 పాయింట్లు వృద్ధి

ఐటీ, టెక్ కంపెనీల షేర్లు ఆకర్షణీయం



ముంబై, డిసెంబర్ 5: దేశీయ స్టాక్ మార్కెట్లు పడుతూ.. లేస్తూ.. పయనించినా, ఆఖర్లో మాత్రం లాభాల్లోనే ముగుస్తున్నాయి. ఇలా వరుసగా 5 రోజుల్లో మదుపరుల సంపద సైతం లక్షల కోట్ల రూపాయల్లో పెరగడం విశేషం. గురువారం ఒక్కరోజే బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 809.53 పాయింట్లు లేదా 1 శాతం పుంజుకొని 81,765.86 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 1,361.41 పాయింట్లు ఎగబాకడం గమనార్హం. అయితే ఈ దశలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీ దిగిరాక తప్పలేదు. ఇక నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 240.95 పాయింట్లు లేదా 0.98 శాతం ఎగిసి 24,708.40 దగ్గర నిలిచింది.

### అమెరికా జోష్

భారతీయ ఈక్విటీలు ఇంతలా బలపడటానికి అమెరికా మార్కెట్ల ర్యాలీ బాగా కలిసొచ్చింది. అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ ఆకర్షణీయ వృద్ధిని కనబరుస్తుండటం, ద్రవ్యోల్బణం దిగొస్తుండటంతో తొలిసారి డోజోన్స్ 45వేల మార్కును దాటింది. అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచీ అమెరికా వృద్ధి సూచీలు పరుగులు పెడుతున్నాయి మరి. అక్కడి ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ చీఫ్ పావెల్ కూడా దేశ ఆర్థిక ముఖచిత్రం బాగుపడిందని కొనియాడటం.. మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత బలపర్చింది. ఇక దేశీయంగా చూస్తే.. ఐటీ కంపెనీల షేర్లు ఇన్వెస్టర్లను అమితంగా ఆకట్టుకున్నాయి.

### రూ.458 లక్షల కోట్లకు..

వరుసగా ఐదోరోజూ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగియడంతో ఆయా సంస్థల మార్కెట్ విలువ కూడా అదే స్థాయిలో పెరుగుతూపోతున్నది. గడిచిన 5 రోజుల్లో బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.15,18,926.69 కోట్లు ఎగిసి రూ.4,58,17,010.11 కోట్లకు (5.41 ట్రిలియన్ డాలర్లు) చేరింది. ఈ ఐదు రోజుల్లో సెన్సెక్స్ 2,722.12 పాయింట్లు లేదా 3.44 శాతం పుంజుకున్నది. 'అంతర్జాతీయ మార్కెట్లలో డోజోన్స్, ఎస్అండ్‌పీ 500, నాస్‌డాక్ లాభాల్లో కదలాడుతుండటం.. భారతీయ మార్కెట్లకు లాభిస్తున్నది' అని మెహెతా ఈక్విటీస్ లిమిటెడ్ రిసెర్చ్ విభాగం టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు భారీ లాభాలను అందుకున్నాయి. ఐటీ రంగ సూచీ గరిష్ఠంగా 1.96 శాతం పెరిగింది.

### ఎఫ్ఐఐ కొనుగోళ్లు

గతకొంత కాలంగా దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ దిశగా అడుగులు వేస్తున్న విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ).. మళ్లీ కొనుగోళ్ల వైపు వచ్చారు. బుధవారం రూ. 1,797.60 కోట్ల విలువైన షేర్లను కొన్నట్టు స్టాక్ ఎక్సేంజీ వర్గాలు తెలిపాయి. దీంతో గురువారం సైతం ఇదే జోష్ ఉందన్న అంచనాలు వస్తున్నాయి. ఇక సెన్సెక్స్‌లో టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లూ పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 0.27 శాతం, స్మాల్‌క్యాప్ 0.16 శాతం అందిపుచ్చుకున్నాయి. ఇక శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలు ఉండనున్నాయి. దీంతో మార్కెట్ ట్రేడింగ్‌పై ఈ ప్రభావం ఎక్కువేనని చెప్పవచ్చు. గత ఏడాది ఏప్రిల్ నుంచి కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ యథాతథంగానే ఉంచుతున్న విషయం తెలిసిందే.

## భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలను వెనక్కి పిలిచిన బంగ్లాదేశ్




భారతదేశంలోని ఇద్దరు సీనియర్ దౌత్యవేత్తలు తక్షణమే తిరిగి రావాలని బంగ్లాదేశ్ సర్కార్ ఆదేశించింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగిపోతున్నాయి. టాటా నానో ఈవీ వచ్చేస్తుంది?.. ధర ఎంతంటే?అయితే, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు వీరిద్దరూ ఢాకా నుంచి పని చేయాలని సూచించినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో అష్రఫుల్ రహ్మాన్ నిన్ననే బంగ్లాదేశ్‌కు వెళ్లినట్లు సమాచారం. ఇక, త్రిపురలోని ఆరిఫ్ రేపు (డిసెంబర్ 7) స్వదేశానికి వెళ్లనున్నారు. కాగా, ఇటీవల త్రిపురలోని అగర్తలాలో ఉన్న బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషన్ ఆఫీస్ ముందు వందల మంది ప్రజలు ఆందోళన చేశారు. ఆ కార్యాలయం బంద్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొందరు రాయబార క్యాంప్ కార్యాలయంలోకి దూసుకెళ్లినట్లు సమాచారం. దీనిపై బంగ్లాదేశ్ విదేశాంగశాఖ మాట్లాడుతూ.. ఉద్దేశపూర్వకంగానే నిరసనకారులను ఆఫీసులోకి పంపించారని ఆరోపించింది. ఈ సందర్భంగా బంగ్లాదేశ్ జాతీయ పతాకంతో పాటు మరి కొన్ని వస్తువులు ధ్వంసమైనట్లు వెల్లడించింది.

## విశాల్ మెగా మార్ట్ రూ. 8,000 కోట్ల ఐపీఓ ఒక్కో షేర్ ఏంతంటే..

దేశంలో ప్రసిద్ధ రిటైల్ మార్కెట్లలో ఒకటైన విశాల్ మెగా మార్ట్ లిమిటెడ్ తన రూ. 8,000 కోట్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం సిద్ధమైంది. ఇది డిసెంబర్ 11 నుంచి ప్రారంభం కానుంది. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. విశాల్ మెగా మార్ట్ రూ. 8,000 కోట్ల ఐపీఓ.. ఒక్కో షేర్ ఏంతంటే..భారతదేశంలో ప్రముఖ రిటైల్ బ్రాండ్‌లలో ఒకటైన విశాల్ మెగా మార్ట్ తన రూ. 8,000 కోట్ల %ఖూూ% కోసం సిద్ధమైంది. ఇది డిసెంబర్ 11, 2024 నుంచి మొదలుకానుంది. ఈ డిసెంబర్ 13 వరకు పెట్టుబడిదారులకు అందుబాటులో ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ డిసెంబరు 10న ఒకరోజు పాటు తెరవబడుతుంది. విశాల్ మెగా మార్ట్ అనేది ఆఫర్ ఫర్ సేల్ అంటే కంపెనీకి చెందిన కొత్త షేర్లు ఇందులో జారీ చేయబడవు.ఈ ద్వారా సమయత్ సర్వీసెస్ తన వాటాలో కొంత భాగాన్ని విక్రయించనుంది. ప్రస్తుతం విశాల్ మెగా మార్ట్‌లో సమయత్ సర్వీసెస్ ఎల్ఎల్‌పీకి 96.55 శాతం వాటా ఉంది. ఈ మొత్తం ప్రక్రియ నుంచి కంపెనీకి ఎటువంటి డబ్బు అందదు. విక్రయించే షేర్‌హోల్డర్లు దీని వల్ల ప్రయోజనం పొందుతారు. ఈ ఐపీఓ కోసం ఒక్కో షేరుకు రూ. 74-78 ధరను నిర్ణయించారు.ప్రీ-ఐపీఓ ప్రక్రియవిశాల్ మెగా మార్ట్ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ని అక్టోబర్‌లో దాఖలు చేసింది. దీనిని (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) ఆమోదించింది. అంతకుముందు జూలైలో కంపెనీ కాన్ఫిడెన్షియల్ ప్రీ-ఫైలింగ్ ప్రక్రియ ద్వారా ప్రతిపాదన పత్రాలను కూడా సమర్పించింది. ఈ గోప్య ప్రక్రియలో కంపెనీ పత్రాలను సమీక్షిస్తుంది. ఆ తర్వాత అది మెరుగుదలలను కోరుతుంది. ఆ తర్వాత పత్రం బహిరంగంగా విడుదల చేయబడుతుంది.విశాల్ మెగా మార్ట్‌విశాల్ మెగా మార్ట్ భారతదేశంలోని ప్రముఖ సూపర్ మార్కెట్ బ్రాండ్లలో ఒకటి. దీని లక్ష్యం మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ఆదాయ సమూహం వినియోగదారులు. దీని ఉత్పత్తులలో అనేక బ్రాండ్లు ఉన్నాయి. ఈ కంపెనీ ప్రధాన దృష్టి దుస్తులు. సాధారణ వస్తువులు, ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ ) కూడా ఉన్నాయి. విశాల్ మెగా మార్ట్ జూన్ 30, 2024 నాటికి భారతదేశం అంతటా 626 స్టోర్‌లను కలిగి ఉంది. ఇది మొబైల్ యాప్, వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ షాపింగ్‌ను అందిస్తుంది.

## సీఎం రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై ఉతికారేసిన సామాన్యుడు!

ఈ జిల్లా అభివృద్ధి అంతా ఇంతా కాదయా.. ఏకంగా దుబాయ్ కే..

పుష్ప 2లో గంగమ్మ జాతర వేషధారణతో పూనకాలు.. అసలు చరిత్ర తెలుసుకుంటే వైల్డ్ ఫైరే!

ఉదయం 4 గంటలకే స్టార్ట్.. ఒక్కసారి ఈ హోటల్‌కు వెళ్తే.. మళ్లీ మళ్లీ వెళ్లాలనిపిస్తుంది..

కూరగాయలు ధరలు రోజురోజుకు పైపైకి పెరుగుతున్నాయి. విశాఖ నగరంలో ఉల్లిపాయలు, టమాటా, వెల్లుల్లి ధరలు అయితే రోజు వ్యవధిలో కిలోకి ఐదు రూపాయలు పైబడి రైతుబజార్లో పెరిగింది. అయితే మళ్లీ సామాన్యమైన ధరలు నగరవాసులకు అందుబాటులోకి వస్తాయని రైతు బజార్ ఎస్టేట్ అధికారి కొండబాబు అంటున్నారు. రైతుబజార్‌లో ఉల్లిపాయ కిలో రూ.52 ఉంటే, బహిరంగ మార్కెట్లో ఉల్లి కిలో రూ. 70 అమ్మకాలు చేస్తున్నారు. మిగతా సరుకులు ధరలు కూడా రోజు రోజుకు పెరుగుతున్నాయి. కర్నూలు ఉల్లి లేకపోవడంతో సోలాపూర్ ఉల్లిపాయలు తీసుకొస్తున్నామని అధికారులు చెబుతున్నారు. కర్నూలు ఉల్లి అందుబాటులో వచ్చిన వెంటనే ధరలో తగ్గే అవకాశం ఉందని తెలుపుతున్నారు.ప్రకటనలుజివర్షాలు కారణంగా టమాటా పంటలు దెబ్బతిన్నాయని అందుకే టమాట ధర పెరుగుతుందని స్టేట్ ఆఫీసర్ కొండబాబు తెలిపారు. ప్రస్తుతం టమాట ధర కిలో 47 రూపాయలు ఉందని మరో రెండు వారాలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. వెల్లుల్లి ధర ప్రస్తుతం 320 రూపాయలు ఉంది. మరో రెండు నెలల పాటు ఇదే ధర ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. రెండు మూడు వారాలపాటు ధరలు పెరిగే అవకాశం ఉందని స్టేట్ ఆఫీసర్ కొండబాబు చెబుతున్నారు.

## షాకింగ్.త్వరలో పెరగనున్న కూరగాయల ధరలు, కారణమిదేనా



దేశంలో ఈసారి వచ్చిన పెళ్లిళ్ల సీజన్‌లో కూరగాయల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పెళ్లిళ్లు చేసుకునే వారు వంటల కోసం ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుందని అంటున్నారు. ఇప్పటికే కిరాణా సామాగ్రి, ఆయిల్ ధరలు కూడా చాలా పెరిగాయి. ఎందుకంటే ఇటీవల వచ్చిన నివేదికలో రిటైల్ ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. భారతదేశ రిటైల్ ద్రవ్యోల్బణం ఆగస్టులో 5.49 శాతం నుంచి అక్టోబర్‌లో 14 నెలల గరిష్ట స్థాయి 6.21 శాతానికి పెరిగింది. పెరుగుతున్న కూరగాయల ధరల నేపథ్యంలో ఆహార ద్రవ్యోల్బణం గత నెలలో 9.2 శాతం నుంచి 10.87 శాతానికి చేరుకుంది.

### కూరగాయల ధరలు కారణమిదేనా..

అయితే దీనికి ప్రధాన కారణం కూరగాయల ధరలు 42.18 శాతం పెరగడమేనని నిపుణులు అంటున్నారు. పచ్చికూరగాయల ధరలు గతం కంటే స్వల్పంగా తగ్గాయి. కానీ వెల్లుల్లి, బంగాళదుంప వంటి తదితర ధరలు మాత్రం నిలకడగా ఉన్నాయి. ఇవి మరికొన్ని రోజుల్లో మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో డ్రైఫ్రూట్స్ ధరలు కూడా పెరగడం విశేషం. ఇక బంగారం ధరల విషయానికి వస్తే పెళ్లిళ్ల సీజన్ ఉన్న నేపథ్యంలో అనేక మంది ముందే బుక్ చేసుకున్నారు. ఈ క్రమంలో వీటి ధరలు గతంలో కంటే తగ్గే ఛాన్స్ ఉందని చెబుతున్నారు.

### బంగారం, వెండి ఇలా..

దీపావళి నాటికి కిలో వెండి ధర రూ. 99 వేలకు చేరుకోగా, 10 గ్రాముల బంగారం ధర రూ. 82-83 వేలకు చేరుకుంది. ప్రస్తుతం వెండి ధర కిలో రూ. 90-91 వేలకు తగ్గగా, బంగారం ధర కూడా 10 గ్రాములు రూ.78 వేల స్థాయికి చేరుకుంది. అందువల్ల తగ్గిన రేట్ల ప్రయోజనం ముందుగా కొనుగోలు చేసిన వారికి లభించలేదని చెప్పవచ్చు. అయితే మరికొన్ని రోజుల్లో బంగారం ధరలు మాత్రం పెరిగే అవకాశం లేదని పలువురు చెబుతుండగా, మరికొంత మంది మాత్రం పెరుగుతాయని అంటున్నారు.

## పీఎల్ఐ స్కీమ్ సూపర్ సక్సెస్ ఉద్యోగాల కల్పనలో





కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి-అనుసంధాన ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం దేశంలో ఉద్యోగ కల్పనలో నయా రికార్డును సృష్టించింది. జూన్ 2024 వరకు మొత్తం 5.84 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. వచ్చే ఐదేళ్లలో లేదా అంతటా సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్న మొత్తం 16.2 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాల్లో 36 శాతంగా ఉంది. ఇటీవల ఓ ఆర్‌టీఐ అప్లికేషన్‌కు సమాధానంగా వివిధ మంత్రిత్వ శాఖల నుంచి ఇంచుమించు 14 రంగాల్లో ఉద్యోగాల కల్పనలో పీఎల్ఐ కీలక పాత్ర పోషించింది. మొబైల్ ఫోన్లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాల్లో పీఎల్ఐ స్కీమ్ ద్వారా యువత భారీగా ఉద్యోగా పొందారు. ఈ మూడు రంగాల్లో సృష్టించిన మొత్తం ఉద్యోగాలలో 75 శాతానికి పైగా ఉందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2026-27 నాటికి 2.5 లక్షల ఉద్యోగాలను సృష్టించేందుకు ఉద్దేశించిన ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించిన పీఎల్ఐ పథకం జూన్ 2024 నాటికి ఇప్పటికే 2.45 లక్షల ఉద్యోగాలను సృష్టించింది. పీఎల్ఐ స్కీమ్ ఏప్రిల్ 2020లో ప్రకటించారు. దేశీయ తయారీని పెంచడంతో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం లక్ష్యంగా భారత ప్రభుత్వ ఈ స్కీమ్‌ను లాంచ్ చేసింది. పీఎల్ఐ స్కీమ్ నిర్దిష్ట ఉత్పత్తి, పెట్టుబడి లక్ష్యాలను చేరుకునే అర్హత కలిగిన కంపెనీలకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఈ ప్రోత్సాహం సాధారణంగా పెరుగుతున్న అమ్మకాలలో 4-6 శాతంగా ఉంటుంది. ఈ స్కీమ్ ప్రారంభంలో ఎలక్ట్రానిక్స్ రంగం కోసం ప్రారంభించారు. క్రమేపి ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్, ఆటోమోటివ్, పునరుత్పాదక శక్తితో సహా బహుళ పరిశ్రమలను కవర్ చేస్తుంది. ఈ పథకం పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఎగుమతులను మెరుగుపరచడం, ఉపాధిని సృష్టించడం, ప్రపంచ తయారీ కేంద్రంగా మారాలనే భారతదేశ లక్ష్యానికి అనుగుణంగా రూపొందించారు.

## మనుషులను ఉతికి ఆరేస్తుంది!



### 'హ్యూమన్ వాషింగ్ మెషీన్' తయారు చేసిన జపాన్ కంపెనీ

### ఓ వ్యక్తి స్నానానికి 15 నిమిషాలు

### త్వరలో మార్కెట్లోకి: కంపెనీ

టోక్యో, బట్టలు ఉతికి ఆరేసినట్టు మనుషులను కూడా ఉతికి ఆరేసే 'హ్యూమన్ వాషింగ్ మెషీన్లు' భవిష్యత్తులో రాబోతున్నాయి. బాగా అలసిపోయిన వ్యక్తి స్నానం చేసే ఓపిక లేకపోతే.. మెషీన్‌లోని టబ్‌లో 15 నిమిషాలు కూర్చుంటే చాలు! కొద్ది నిమిషాల తర్వాత తలతలలాడే శరీరంతో బయటకు రావొచ్చు! మెషీన్‌లోని 'ఏఐ' (కృత్రిమ మేధ) వ్యక్తి శరీరం, చర్మం తీరును పరిగణనలోకి తీసుకొని వాష్ అండ్ డ్రై ఆప్షన్స్ నిర్ణయిస్తుంది. జపాన్‌కు చెందిన 'సైన్స్ కో' కంపెనీ ఇంజనీర్లు ఈ మెషీన్‌ను తయారుచేసినట్టు 'డెయిలీ మెయిల్' కథనం పేర్కొన్నది. ఒసాకా కన్సాయ్ ఎక్స్‌పోలో 1,000 మంది అతిథులు ప్రయోగాత్మకంగా వాడుకోవటానికి ఏర్పాట్లు జరిగాయి.ఈ ప్రదర్శన తర్వాత మాస్ ప్రొడక్షన్ వర్షన్‌ను విడుదల చేస్తామని 'సైన్స్ కో' కంపెనీ చైర్మన్ ఆయోమా వెల్లడించారు. మనుషుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని జపాన్ ఇంజినీర్లు దీనిని తయారుశారు. అయితే.. ఈ మెషీన్ డిజైన్ 50 ఏండ్ల క్రితం నాటిది. 1970లో జపాన్ వరల్డ్ సాన్యో ఎలక్ట్రిక్ కో (ప్రస్తుతం పానసోనిక్) దీనిని మొదటిసారి తయారుచేసింది. దాంతో పోల్చితే కొత్త వెర్షన్‌లో అత్యధిక మసాజ్ బాల్స్ వంటివి అమర్చినట్టు తయారీదారులు పేర్కొన్నారు.ఎలా పనిచేస్తుంది?ఫైటర్‌జెట్ కాక్‌పీట్ ఆకారంలోని ప్లాస్టిక్ ప్యాడ్‌లోకి మనిషి ప్రవేశించాక, అది సగానికిపైగా గోరువెచ్చని నీరు నిండుతుంది. ఆ తర్వాత అందులోని హైస్పీడ్ జెట్స్ నీటిని వేగంగా విరజిమ్ముతుంది. స్నానం చేసే వ్యక్తికి ఆహ్లాదపర్చేందుకు ఇందులో ఏర్పాట్లు ఉన్నాయట. ఏఐ ద్వారా స్నానం చేస్తున్న వ్యక్తి శారీరక పరిస్థితిని మెషీన్ సేకరిస్తుందట.

## భారీగా పెరిగిన భారత్ ఫారెక్స్
# నిలువలు వెల్లడించిన ఆర్బీఐ డేటా



భారతదేశ ఫారెక్స్ నిలువలు భారీగా పెరిగాయి. గతవారం ఫారెక్స్ నిల్వాలు 15.267 బిలియన్లు పెరిగాయని రిజర్వ్ బ్యాంక్ డేటా పేర్కొంది. దాంతో దేశం మొత్తం విదేశీ మారక ద్రవ్య నిలువలు 653.966 బిలియన్లకు చేరాయి. గత మూడేళ్లలో ఒక వారంలో అత్యధికంగా పెరగడం ఇదే తొలిసారి. దాదాపు నాలుగు నెలలుగా విదేశీ మారక ద్రవ్య నిల్వాలు తగ్గుతూ వస్తున్నాయి. ఇటీవల 11 నెలల కనిష్ఠానికి చేరుకున్నది. ఆ తర్వాత హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. గత సంవత్సరం సెప్టెంబర్ మొదటల్లో భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వాలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి 704.89 బిలియన్ డాలర్లకు చేరాయి. అప్పటి నుంచి ఫారెక్స్ నిలువలు వరుసగా తగ్గుతూ వచ్చాయి. ప్రస్తుతం గరిష్ఠ స్థాయితో పోలిస్తే 7శాతం తక్కువగా ఉన్నాయి. రూపాయి పతనం నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ జోక్యం వల్లే విదేశీ మారక ద్రవ్యం నిలువలు తగ్గడానికి కారణమని భావిస్తున్నారు. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి ఇప్పుడు ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వాల్లో అతిపెద్ద భాగమైన.. భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు (%ఖీజూ%) 557.282 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ డేటా పేర్కొంది. ఈ డేటా ప్రకారం.. ప్రస్తుతం బంగారు నిల్వాలు 74.325 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న నిలువలు దాదాపు 10 నుంచి 11 నెలల అంచనా వేసిన దిగుమతులకు సరిపోతాయని అంచనా. 2023లో భారత్ విదేశీ మారక ద్రవ్య నిల్వులకు దాదాపు 58 బిలియన్లు పెంచగా.. 2022లో 71 బిలియన్లు తగ్గాయి. 2024లో 20 బిలియన్లకుపైగా పెరిగాయి.

# ఇండస్ఇండ్ పరిస్థితి మెరుగ్గానే

**డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**స్పష్టంచేసిన రిజర్వుబ్యాంక్**




ప్రైవేట్ రంగ బ్యాం కుల్లో ఒకటైన ఇండస్ఇండ్ బ్యాంక్ లెక్కల్లో వచ్చిన రూ.2,100 కోట్ల తేడాపై రిజర్వు బ్యాంక్ దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా ఉన్నదని మార్కెట్లో గుప్పుమన్న వార్తలపై సెంట్రల్ బ్యాంక్ స్పందించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితికి వచ్చిన ఢోకా ఏమీ లేదని, డిపాజిటర్లు, ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చింది. ప్రస్తుతం బ్యాంక్‌లో నెలకొన్న పరిస్థితులను సమీక్షించడానికి, అకౌంటింగ్ తప్పిదాలపై వాస్తవ పరిస్థితులను త్వరగా అంచనావేయడానికి ఇప్పటికే బ్యాంక్ ప్రత్యేకంగా ఆడిట్ బృందాన్ని నియమించినట్లు ఆర్బీఐ పేర్కొంది. ఈ ప్రత్యేక ఆడిట్ బృందం ఈ నెల చివర్లో లేదా వచ్చే నెల తొలివారంలో తన నివేదికను సమర్పించనున్నదని పేర్కొంది. ఈ నివేదిక ఆధారంగా బ్యాంక్‌పై చర్యలు తీసుకుంటామని పేర్కొం ది. ప్రస్తుతం ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బ్యాంక్ ఆర్థిక మూలాలు దృడంగా ఉన్నాయని, క్యాపిటల్ అడక్వసీ రేషియో 16.46 శాతంగాను, ప్రొవిజన్ కవరేజ్ రేషియో 70.20 శాతంగా ఉన్నదని పేర్కొంది.

### రంగంలోకి ఐసీఏఐ

ఇండస్ఇండ్ బ్యాంక్ ఖాతాల్లో నెలకొన్న అవకతవకలపై నిగ్గు తేల్చడానికి చార్టర్డ్ అకౌంటెంట్ సంఘం ఐసీఏఐ రంగంలోకి దిగింది. రూ.2,100 కోట్ల వరకు లెక్కల్లో వ్యత్యాసంపై ఐసీఏఐ ప్రత్యేక దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక రిపోర్టింగ్ బోర్డ్ ఇచ్చిన సమీక్షపై ఐసీఏఐ ప్రత్యేకంగా సమీక్షించి త్వరలో రిజర్వుబ్యాంక్‌కు తన నివేదికను సమర్పించనున్నది. బ్యాంక్‌లో అకౌంటింగ్ స్టాండర్డ్స్, ఆడిటింగ్, కంపెనీల చట్టం-2013 ప్రకారం షెడ్యూల్ 2, 3 పై కూడా ప్రత్యేకంగా చర్చించనున్నది. మరోవైపు, గడిచిన ఫారెక్స్ లావాదేవీలకు సంబంధించి హెడ్జింగ్ ఖర్చుల్ని బ్యాంక్ తక్కువగా అంచనా వేసినట్టు ఓ అంతర్గత సమీక్షలో తేలింది. బ్యాంకులో పాలనాపరమైన లోపాలున్నాయన్న దానిపై కూడా ఐసీఏఐ దృష్టి సారించనున్నది. గత వారం బ్యాంక్ సీఈవో, ఎండీ కత్‌పాలియా పదవీకాలాన్ని మూడేండ్లకు పెంచుతూ ఇండస్ఇండ్ బ్యాంక్ బోర్డు ప్రతిపాదించినా, ఆర్బీఐ మాత్రం ఏడాదికే అనుమతిచ్చింది.

# కొనసాగుతున్న ఎఫ్ఐఐల అమ్మకాలు

**ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.1.64 లక్షల కోట్లు వెనక్కి**



దేశీయ ఈక్విటీ మార్కెట్లపై విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులో ఆందోళనలో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించిననాటి నుంచి ఈ ఆందోళన తీవ్రస్థాయికి చేరుకున్నది. దీంతో దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి భారీగా తమ పెట్టుబడులను తరలించుకుపోతున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.1.64 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకున్నారు. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం, వాణిజ్య యుద్ధాలు మరింత తీవ్రతరం కావడం ఇందుకు కారణమని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మరోసారి అమెరికా ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటున్నట్లు వచ్చిన వార్తలతో ఎఫ్ఐఐలు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించారు. దీనికి తోడు ఆటోమొబైల్, ఐటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడం కూడా ఎఫ్ఐఐలు వెనక్కి తీసుకోవడానికి ప్రధాన కారణమని రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా తెలిపారు. బ్యాంకింగ్ రంగ సూచీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నదని, దీంతోపాటు రియల్టీ, ఆటో, మెటల్ సూచీలు కూడా పతనం చెందడం వారి ఆందోళనను తీవ్రతరం చేసింది.

### ఆదుకున్న డీఐఐలు

ఒకవైపు ఎఫ్ఐఐలు భారీ స్థాయిలో నిధులను తరలించుకుపోతుంటే మరోవైపు దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను కుమ్మరించారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఈక్విటీల్లోకి రూ.1.77 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు. కొత్తగా ఈక్విటీ మార్కెట్లోకి పెట్టుబడులు పెట్టేవారి సంఖ్య పెరగడం కూడా ఇందుకు పరోక్షంగా కారణమయ్యాయి.

### తగ్గిన పసిడి రిజర్వులు

గత కొన్ని నెలలుగా తగ్గుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వాలు ఎట్టకేలకు పెరిగాయి. ఈ నెల7తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 15.26 బిలియన్ డాలర్లు ఎగబాకి 653.96 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గత రెండేండ్లలో ఒకేవారంలో ఇంతలా పెరగడం ఇదే తొలిసారి. అంతక్రితం వారంలో రిజర్వులు 1.781 బిలియన్ డాలర్లు కరిగిపోయి 638.698 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గతవారంలో విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 13.993 బిలియన్ డాలర్లు ఎగబాకి 557.282 బిలియన్ డాలర్లకు చేరుకోగడం ఇందుకు కారణం. కానీ, బంగారం నిల్వాలు మాత్రం కరిగిపోయాయి. గతవారంలో 1.053 బిలియన్ డాలర్లు తగ్గి 74.325 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు రిజర్వు బ్యాంక్ వెల్లడించింది.

# ఎంఎస్ఎంఈలపై ప్రభుత్వం శీతకన్ను

**కాగితాలకే పరిమితమైన నూతన పాలసీ**

**ఇతర రాష్ట్రాలతో మార్కెటింగ్ సమస్యలు**



ఉపాధి రంగానికి ఆయువు పైట్టెన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) రంగం తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నది. రాష్ట్ర ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పారిశ్రామిక అనుకూల విధానాలతో ఎంఎస్ఎంఈ రంగం ఎంతగానో వృద్ధి చెందింది. ఇంజినీరింగ్, కెమికల్స్, మెటల్, ఆహార ఉత్పత్తులు రాష్ట్ర అవసరాలను తీర్చడంతోపాటు ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి అయ్యేవి. అయితే గత కొంతకాలంగా గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి తీవ్ర పోటీ ఏర్పడినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అక్కడి ప్రభుత్వాలు ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల తక్కువ ధరకే వారు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలను పూర్తిగా విస్మరించడం వల్ల ఆయా రాష్ట్రాల పోటీని తట్టుకునే పరిస్థితి లేకుండా పోయిందని వారు పేర్కొంటున్నారు. ఈ రంగాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ఎంఎస్ఎంఈ-2024 పాలసీ కాగితాలకే పరిమితం కావడంతోపాటు ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహకాలు అందకపోవడంతో చిన్న..చితక సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

**గిరాకీ అంతంతే..**

ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు గిరాకీ లేకుండా పోతున్నది. ఇతర రాష్ట్రాల నుంచి పోటీ తీవ్రతరం కావడంతో కొనేవాళ్లు కరువయ్యాయని పరిశ్రమ వర్గాలు వెల్లడిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధానంగా ఆహార పదార్థాలు, కెమికల్స్, మెటల్ ఉత్పత్తులు, ఎలక్ట్రికల్ యంత్రాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, రబ్బర్, ప్లాస్టిక్ ఉత్పత్తులు, అల్లిక-దుస్తుల ఉత్పత్తులు తయారవుతున్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి ఆహార పదార్థాల నుంచి పోటీ ఎదురవుతుండగా.. మహారాష్ట్ర, గుజరాత్ నుంచి ప్లాస్టిక్, కెమికల్స్, తమిళనాడు నుంచి యంత్రాలకు పోటీ ఎదురవుతున్నదని చెబుతున్నారు. ఉత్పత్తి వ్యయంకన్నా తక్కువ ధరకు ఆయా రాష్ట్రాలు మార్కెటింగ్ చేస్తున్నాయని, దీనివల్ల ఉత్పత్తులు అమ్ముకోలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వారు వాపోతున్నారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ కూడా రంగంలోకి దిగిందని, ఆయా రాష్ట్ర ఉత్పత్తులను తెలంగాణలో ప్రమోట్ చేయడానికి ఆ రాష్ట్రం పెద్ద ఎత్తున తాయిలాలు ప్రకటిస్తున్నది. ఇప్పటికే మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు ఫార్మా, ఆహార ఉత్పత్తుల పరిశ్రమలను ఆకర్షించేందుకు తరచూ రాష్ట్రంలోని పరిశ్రమ వర్గాలతో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. ఓ వైపు రాష్ట్రంలో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం, మరోపక్క ఇతర రాష్ట్రాలు పిలుస్తుండడంతో ఎంఎస్ఎంఈలు పక్క రాష్ట్రాలకు వెళ్లే అనివార్య పరిస్థితులు ఏర్పడుతున్నట్లు చెబుతున్నారు.

**బీఆర్ఎస్ హయాంలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి..**

**2,500 ఎకరాల్లో 28 పారిశ్రామికవాడల ఏర్పాటుతోపాటు 12 పారిశ్రామికవాడల అప్‌గ్రేడేషన్, మరో 6 కొత్త పార్కుల ప్రతిపాదన**

**దేశంలో ఎక్కడా లేనివిధంగా సుమారు 500 ఎకరాల్లో గ్రీన్ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు. ఇందులో దాదాపు రూ.1,500 కోట్ల పెట్టుబడులతో 450 పరిశ్రమలు ఏర్పాటుకాగా, వీటిద్వారా 35 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి.**

**2014 నుంచి సుమారు 20 వేల ఎంఎస్ఎంఈలు కొత్తగా నమోదు చేసుకున్నాయి. దీంతో మొత్తం సంఖ్య 26 లక్షలకు చేరుకున్నాయి.**

**ప్రస్తుతం రాష్ట్రంలో ఈ చిన్న-చితక సంస్థలు మొత్తంగా రూ.31 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి.**

**ఈ విభాగంలో ఉపాధి పొందుతున్నవారి సంఖ్య దాదాపు 40 లక్షలు**

**2014-2023 మధ్యకాలంలో ఎంఎస్ఎంఈల వార్షిక వృద్ధిరేటు 11 శాతం నుంచి 15 శాతానికి చేరుకున్నది.**

# రైలు ప్రయాణంలో మిడిల్ బెర్త్‌తో ఇబ్బందులు రైల్వేశాఖ నిబంధనలివే



భారతదేశంలో చౌకన ప్రయాణ రవాణా సాధనంగా రైలు ప్రయాణం ఉంటుంది. ముఖ్యంగా దూర ప్రాంతాలకు ప్రయాణించాలంటే కచ్చితం రైలు ప్రయాణాన్నే ఎంచుకుంటారు. అయితే రైలు ప్రయాణం చేయాలంటే ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకోవాలి. లేదంటే జనరల్ బోగీల్లో వెళ్లాల్సి ఉంటుంది. ఇలా రైలు టిక్కెట్లు బుక్ చేసుకున్నప్పుడు మనకు మిడిల్ బెర్త్ వస్తే ఆ బాధ మామూలుగా ఉండదు. కూర్చోడానికి చాలా ఇబ్బంది పడాల్సి ఉంటుంది. భారతదేశంలో రైలులో ప్రయాణించడం ఒక సాధారణ, అనుకూలమైన రవాణా విధానం. భారతీయ రైల్వేలు ప్రయాణీకులకు అనేక రకాల వసతిని అందిస్తాయి. వాటిలో మూడు-టైర్ బెర్త్‌లతో (ఎగువ, మధ్య, దిగువ) స్లీపర్ కోచ్‌లు ఉన్నాయి. అయితే రైలు ప్రయాణంలో ప్రయాణీకులు తప్పనిసరిగా పాటించాల్సిన కొన్ని నిర్దిష్ట నియమాలు ఉన్నాయి. ముఖ్యంగా మధ్య బెర్త్ విషయానికి వస్తే ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. మధ్య బెర్త్‌లోని ప్రయాణీకులు నిద్రించడానికి తమ బెర్త్‌ను కింద ఉంచుకోవడానికి భారతీయ రైల్వే శాఖ ఒక సమయ వ్యవధిని స్పష్టం చేసింది. మధ్య బెర్త్ వచ్చిన ప్రయాణికులు రాత్రి 10:00 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6:00 గంటల వరకు పడుకోవచ్చు. నిద్రవేళలు ముగిసిన తర్వాత ప్రయాణీకులు మధ్య బెర్త్‌ను నిటారుగా ఉండే స్థానానికి మడవాలి. ఇది దిగువ బెర్త్‌లో కూర్చోవడానికి స్థలాన్ని అందిస్తుంది, దిగువ, మధ్య బెర్త్‌లపై ఉన్న ప్రయాణీకులు సౌకర్యవంతంగా కూర్చోవడానికి వీలు కల్పిస్తుంది. ముఖ్యంగా పగటిపూట మధ్య బెర్త్‌ను వదిలివేయకూడదని రైల్వే నిబంధనలు ఉన్నాయి. నిద్రపోని సమయాల్లో మధ్య, దిగువ బెర్త్ ప్రయాణీకులకు దిగువ బెర్త్ ఒక సాధారణ సీటింగ్ ప్రాంతంగా పంచుకోవాల్సి ఇది కోచ్‌లోని పరిమిత సీటింగ్ స్థలాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చేస్తుంది. ఉదయం 6 గంటల తర్వాత మిడిల్ బెర్త్‌లో కూర్చున్న ప్రయాణీకుడు దానిని మడవడానికి నిరాకరిస్తే అది ఇతర ప్రయాణీకులకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. అలాంటి సందర్భాలలో, మిడిల్ బెర్త్ ప్రయాణీకుడిని దానిని మడవమని అభ్యర్థించే హక్కు ప్రయాణీకులకు ఉంటుంది. నిబంధనలను పాటించకపోతే రైలు సిబ్బందికి లేదా టికెట్ ఎగ్జామినర్ నివేదించవచ్చు.

### రైలు ప్రయాణంలో ఇతర నియమాలు

రైళ్లలో ధూమపానం, మద్యం సేవించడం కచ్చితంగా నిషేధించబడింది. ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే జరిమానాలు లేదా చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. ప్రయాణీకులు తమ లగేజీని నిర్ణీత ప్రదేశాలలో, దిగువ బెర్త్ కింద లేదా లగేజీ రాక్‌లపై ఉంచాలి. నడిచే ప్లేస్‌లో లగేజీ పెడితే మీపై చర్యలు తీసుకుంటార. రైలులో రాత్రి 10 గంటల తర్వాత డిమ్ లైట్లను మాత్రమే వేయాలి. ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉండటానికి ఫోన్ల సౌండ్‌ను కూడా తగ్గించాలి. ప్రతి ప్రయాణీకుడు వారికి కేటాయించిన బెర్త్ లేదా సీటు వద్దే కూర్చోవాలి. సీట్ల మార్పిడి పరస్పర అంగీకారంతో మాత్రమే చేయాలి. రైలులో పరిశుభ్రతను కాపాడుకోవడానికి ప్రయాణికులను డస్ట్‌బిన్‌లలో మాత్రమే వ్యర్థాలను వేయాల్సి ఉంటుంది. భారతీయ రైల్వేలు తన 'స్వచ్ఛ రైలు' ప్రచారంలో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నారు. అత్యవసరవైద్య పరిస్థితులు లేదా ప్రమాదాలు వంటి నిజమైన అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే అత్యవసర గొలుసును లాగడం అనుమతి ఉంటుంది. అకారణంగా గొలుసు లాగితే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

# మూడేళ్లల్లో ఎఫ్‌డీలపై ముచ్చటైన రాబడి ది బెస్ట్ మూడు బ్యాంకులివే


ఫిక్స్‌డ్ డిపాజిట్ అనేది మీకు స్థిరమైన రాబడిని ఇచ్చే సురక్షితమైన పెట్టుబడి. ఎఫ్‌డీల్లో ఏడు రోజుల నుంచి 10 సంవత్సరాల వరకు స్వల్ప లేదా దీర్ఘకాలిక కాలానికి పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఎంత పెట్టుబడి పెడతారు? ఎంతకాలం పెట్టుబడి పెడతారు? అనే దానిపై మీరు సంపాదించే వడ్డీ ఆధారపడి ఉంటుంది. ఎఫ్‌డీలపై వడ్డీ రాబడిని ప్రతి నెలా, ప్రతి 3 నెలలకు, ప్రతి 6 నెలలకు, ప్రతి సంవత్సరం, లేదా పెట్టుబడి ముగిసినప్పుడు ఒకేసారి ఎంచుకునే సదుపాయం ఉంది. సాధారణ, సీనియర్ సిటిజన్లు రూ. 8 లక్షలను మూడు ప్రధాన బ్యాంకుల్లో పెట్టుబడి పెడితే రాబడి ఎంత వస్తుంది? అనే విషయాన్ని ఓ సారి తెలుసుకుందాం. ఎస్‌బీఐ సాధారణ పౌరులకు వడ్డీ రేటు 6.75 శాతం ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7.25 శాతం వడ్డీ ఇస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్యాంక్ ప్రస్తుతం తన 3 సంవత్సరాల ఎఫ్‌డీపైపై సాధారణ పౌరులకు 7 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఎస్‌బీఐ సాధారణ పౌరులకు వడ్డీ రేటు 6.75 శాతం ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేటు 7.25 శాతం వడ్డీ ఇస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్యాంక్ ప్రస్తుతం తన 3 సంవత్సరాల ఎఫ్‌డీపైపై సాధారణ పౌరులకు 7 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.

1 / 5

బ్యాంకు ఆఫ్ బరోడా సాధారణ పౌరులకు వడ్డీ రేటు 7.15 శాతం వడ్డీ ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు 7.65 శాతం వడ్డీ ఇస్తుంది.

బ్యాంకు ఆఫ్ బరోడా సాధారణ పౌరులకు వడ్డీ రేటు 7.15 శాతం వడ్డీ ఇస్తుంటే సీనియర్ సిటిజన్లకు 7.65 శాతం వడ్డీ ఇస్తుంది.

2 / 5





ఎస్‌బీఐ రూ. 8లక్షల పెట్టుబడిపై సాధారణ పౌరులకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,77,914గా ఉంది. అంటే రాబడి రూ. 1,77,914. సీనియర్ సిటిజన్లకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,92,438గా ఉంటుంది. అంటే రాబడి రూ. 1,92,438గా ఉంటుంది.

ఎస్‌బీఐ రూ. 8లక్షల పెట్టుబడిపై సాధారణ పౌరులకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,77,914గా ఉంది. అంటే రాబడి రూ. 1,77,914. సీనియర్ సిటిజన్లకు 3 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,92,438గా ఉంటుంది. అంటే రాబడి రూ. 1,92,438గా ఉంటుంది.

3 / 5

పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.8 లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,85,151 ఉంది. అంటే మూడేళ్లల్లో రాబడి రూ. 1,85,151. సీనియర్ సిటిజన్లకు అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,99,773గా ఉంటే రాబడి రూ. 1,99,773గా ఉంది.

పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.8 లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,85,151 ఉంది. అంటే మూడేళ్లల్లో రాబడి రూ. 1,85,151. సీనియర్ సిటిజన్లకు అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,99,773గా ఉంటే రాబడి రూ. 1,99,773గా ఉంది.

4 / 5

బ్యాంకు ఆఫ్ బరోడాలో రూ.8లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,89,517గా ఉంది. అంటే రాబడి రూ. 1,89,517గా ఉంది. అలాగే సీనియర్ సిటిజన్లకు మెచ్యూరిటీ మొత్తం రూ. 10,04,198గా ఉంది. అంటే అంచనా వేసిన రాబడి రూ. 2,04,198గా ఉంది.

బ్యాంకు ఆఫ్ బరోడాలో రూ.8లక్షల పెట్టుబడిపై అంచనా వేసిన మెచ్యూరిటీ మొత్తం రూ. 9,89,517గా ఉంది. అంటే రాబడి రూ. 1,89,517గా ఉంది. అలాగే సీనియర్ సిటిజన్లకు మెచ్యూరిటీ మొత్తం రూ. 10,04,198గా ఉంది. అంటే అంచనా వేసిన రాబడి రూ. 2,04,198గా ఉంది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332